# జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

సంపుటి : 01 సంచిక : 276, ఎడిటర్: మార్పు సాయి కుమార్ పేజిలు : 08, వెల రూ. 5రూ/ గురువారం -06 - ఫిబ్రవరి - 2025

Published From, Guntur : Circulatedat,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna,Kurnool ,Srikakulam, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad



విలేకరులు కావలెను

ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న జనం రిపోర్టర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు

ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను.

అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు

సంప్రదించండి: 9398 15 6948


## కేంద్రమంత్రి కుమారస్వామికి మంత్రి నారా లోకేశ్ కృతజ్ఞతలు



- కేంద్రమంత్రి కుమారస్వామిని కలిసిన మంత్రి లోకేశ్
- మాజీ ప్రధాని దేవగౌడ ఆశీస్సులు తీసుకున్న లోకేశ్
- విశాఖ స్టీల్ ప్లాంట్‌కు రూ.12వేల కోట్ల నిధులు విడుదల చేసినందుకు కృతజ్ఞతలు

అమరావతి : కేంద్ర భారీపరిశ్రమల మంత్రి హెచ్‌డీ కుమారస్వామిని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ ఢిల్లీలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.

## గొంగడి త్రిషకు తెలంగాణ సర్కారు భారీ నజరానా



2లో

హైదరాబాద్ : భారత యువ క్రికెటర్ గొంగడి త్రిష కు తెలంగాణ సర్కారు భారీ నజరానా ప్రకటించింది. అండర్-19 టీ20 ప్రపంచకప్-2025లో సత్తా చాటిన ఈ ఆల్‌రౌండర్‌కు కోటి రూపాయల నజరానా ఇవ్వనున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. భవిష్యత్తులో త్రిష మరింత గొప్పగా రాణించాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు.

వారికి పది లక్షల చొప్పున - త్రిషకు కోటి రూపాయల బహుమతిని ప్రకటించడంతో పాటు భారత జట్టు సభ్యురాలు, తెలంగాణకు చెందిన ధృతి కేసరికి 10 లక్షల రూపాయల నజరానాను ప్రభుత్వం ప్రకటించింది. అదే విధంగా.. జట్టు హెడ్ కోచ్ నౌషీన్ అల్ ఖదీర్, ట్రైనర్ షాలినికి 10 లక్షల చొప్పున బహుమతిని ప్రకటించారు. కాగా ఇటీవల ముగిసిన ఐసీసీ మహిళల అండర్%-%19 వరల్డ్ కప్ లో త్రిష అద్భుత ప్రదర్శన కనబరిచిన విషయం తెలిసిందే. తన ఆల్‌రౌండ్ ప్రతిభతో భారత్‌ను విజేతగా నిలపడంలో కీలక పాత్ర పోషించింది ఈ యువ తార. ఈ మెగా ఈవెంట్లో ధనాధన్ బ్యాటింగ్‌తో చెలరేగిన త్రిష.. టోర్నమెంట్ చరిత్రలోనే మిగతా..2లో

## గత దశాబ్దంలో మొబైల్, ఎలక్ట్రానిక్స్ తయారీ రంగం ఎలా మారిపోయిందో తెలుసా..?

### 'మేక్ ఇన్ ఇండియా' క్యాంపెయిన్ తో పదేళ్లుగా ఎన్నో ఆవిష్కరణలకు నాంది

- గత దశాబ్దంలో భారతదేశ మొబైల్, ఎలక్ట్రానిక్స్ తయారీ రంగం ఎలా మారిపోయిందో ఒకసారి చూడండి
- 'మేక్ ఇన్ ఇండియా', 'ఆత్మనిర్భర్ భారత్' కార్యక్రమాల కింద దేశంలో ఉత్పత్తి భారీగా పెరిగింది
- బొమ్మలు, రక్షణ పరికరాలు, ఎలక్ట్రిక్ వాహన మోటార్ల ఉత్పత్తిలో కూడా స్వావలంబన వైపు పయనిస్తోంది
- 'మేక్ ఇన్ ఇండి యా' కార్యక్రమం కింద అనేక భాగాలు ఇప్పుడు భారతదేశంలో తయారు చేయబడుతున్నాయని మంత్రి వైష్ణవ్





వివరాలు 2లో..

కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రి అశ్విని వైష్ణవ్ మేక్ ఇన్ ఇండియా కార్యక్రమం ద్వారా మొబైల్ తయారీ రంగంలో గత 10 సంవత్సరాలలో ప్రభుత్వం ఎంతవరకు పురోగతి సాధించిందో వివరించారు

కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం మేక్ ఇన్ ఇండియా నినాదంతో దూసుకెళ్తోంది.. 'మేక్ ఇన్ ఇండియా' క్యాంపెయిన్ తో పదేళ్లుగా ఎన్నో ఆవిష్కరణలకు నాంది పలకడంతో పాటు.. ఎంతో వృద్ధిని సాధించింది.. అయితే.. గత దశాబ్దంలో భారత దేశంలో మొబైల్, ఎల క్ట్రానిక్స్ తయారీ రంగం గణనీయంగా వృద్ధి చెందింది. గతంతో పోలిస్తే.. ఎంతో వృద్ధిని సాధించామని.. మిగతా..2లో

## భారత్ చేరుకున్న వలసదారుల విమానం



2

అక్రమ వలసదారులపై ఉక్కుపాదం మోపుతున్న ట్రంప్ సర్కార్

చట్టవిరుద్ధంగా దేశంలో ఉంటున్న భారతీయులను వెనక్కి పంపిన అమెరికా

205 మంది భారతీయులతో టెక్సాస్ నుంచి అమృత్‌సర్ చేరుకున్న విమానం

### పాక్ ఆక్రమిత కశ్మీర్ లో అడుగుపెట్టనున్న హమాస్..

## అలర్ట్ అయిన ఇంటెలిజెన్స్



2

పీవోకేలో కశ్మీర్ సంఘీభావ దినోత్సవం కార్యక్రమానికి హాజరవుతున్న హమాస్ నేత

హైలెవెల్ మీటింగ్ నిర్వహించిన అమిత్ షా

### గాజాకు సంబంధించి 3 లక్ష్యాలు నిర్దేశించుకున్నాం

## :ట్రంప్ తో భేటీ తర్వాత నెతన్యాహు ప్రకటన



2

ట్రంప్ తో భేటీ అయిన నెతన్యాహు

హమాస్ సైన్యాన్ని నాశనం చేయడమే లక్ష్యమన్న ఇజ్రాయెల్ ప్రధాని

ట్రంప్ తనకు గొప్ప స్నేహితుడని కితాబు

# ఇకపై తెలుగులోనే జీవోలు..

# చంద్రబాబు ప్రభుత్వ కీలక నిర్ణయం

### ప్రతి జీవో ప్రజలు తెలుసుకునేలా పబ్లిక్ డొమైన్ లో...

- అప్పటి హామీని సీఎం హోదాలో చంద్రబాబు నెరవేర్చారు.
- ఏపీ ప్రభుత్వం తెలుగుకు వెలుగు వచ్చేలా ఇక పై మాతృభాషలో ప్రభుత్వ ఆదేశాలు
- ఆంగ్ల ప్రభావంతో తెలుగు భాష మనుగడ ప్రమాదంలో పడిందనే ఆందోళనలు
- ఫలించిన బాబు కృషి గత ప్రభుత్వంలో ఎక్కువగా జీవోలను రహస్యంగా జారీ చేసేవారని ఆరోపణలు
- ప్రస్తుతం ఇంగ్లీషులో జీవోలు వస్తుండటం వల్ల 90 శాతం మంది అర్థం చేసుకోలేకపోతున్నారు



అమరావతి : తెలుగు భాషపై తన మమకారం చూపుతోంది ఏపీ ప్రభుత్వం తెలుగుకు వెలుగు వచ్చేలా ఇక పై మాతృభాషలో ప్రభుత్వ ఆదేశాలు (జీవో)ను వెలువరించనుంది. బుధవారం తొలి తెలుగు జీవోను విడుదల చేసింది. తెలుగు భాషాభివృద్ధికి ఉపయోగపడేలా చంద్రబాబు ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంపై భాషాభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. / దేశ భాష లందు తెలుగు లెస్స అంటూ ఎప్పుడో రాయలువారి కాలంలోనే మన మాతృభాష అధికార భాషగా వర్ధిల్లింది. అయితే కాలక్రమంలో ఆంగ్ల ప్రభావంతో తెలుగు భాష మనుగడ ప్రమాదంలో పడిందనే ఆందోళనలు వ్యక్తమయ్యాయి. ఇక గత ప్రభుత్వంలో మిగతా..2లో

## కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తో మంత్రి నారా లోకేశ్ భేటీ



2లో

ఏపీలో ఎడ్యుకేషన్ మినిస్టర్స్ కాంక్లేవ్ కు అవకాశం కల్పించాలని వినతి

పీఎం శ్రీ పథకంలో మరో 1,514 పాఠశాలలకు అవకాశం ఇవ్వాలంటూ విజ్ఞప్తి

పూర్వోదయ పథకం కింద రూ. 5,684 కోట్లు మంజూరు చేయాలని అభ్యర్థన

## తనకు కేసీఆర్ ఫోన్ చేశారనే వార్తలపై ఈటల రాజేందర్ స్పందన



2

- ఈటలను మళ్లీ బీఆర్ఎస్ లోకి రావాలని కేసీఆర్ పిలిచారంటూ ప్రచారం
- తనంటే గిట్టని వాళ్లు తప్పుడు ప్రచారం చేస్తున్నారన్న ఈటల
- తెలంగాణలో బీజేపీని అధికారంలోకి తీసుకురావడమే తన లక్ష్యమని వ్యాఖ్య

## ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో అందరి చూపూ ఆ ఐదు స్థానాలపైనే..!



2

- న్యూఢిల్లీ నుంచి మాజీ సీఎం కేజ్రీవాల్ పోటీ
- కల్కాజీ బరిలో బీజేపీ నుంచి రమేశ్ బిధూరి, ఆప్ నుంచి సీఎం అతిశీ
- జంగ్‌పుర నియోజకవర్గంలో పోటీ పడుతున్న మనీశ్ సిసోడియా

## జంప్ జిలానీలకు కొత్త టెన్షన్..!

## కేటీఆర్ వ్యాఖ్యలపై సీఎం రేవంత్ రెడ్డి ఏమన్నారంటే..

- కాంగ్రెస్ పార్టీలో చేరిన 10 మంది ఎమ్మెల్యేలకు అసెంబ్లీ కార్యదర్శి నోటీసులు జారీ
- బీఆర్ఎస్ ఇచ్చిన ఫిర్యాదుపై లిఖితపూర్వకంగా వివరణ ఇవ్వాలన్నారు.
- సుప్రీంకోర్టు ఆదేశాలతో ఎమ్మెల్యేలకు నోటీసులు జారీ చేశారు శాసనసభ కార్యదర్శి
- కాంగ్రెస్‌లో చేరిన 10 మంది ఎమ్మెల్యేలపై అనర్హత వేటు పడే వరకు తమ పోరాటం ఆగదు: -కేటీఆర్
- ఎమ్మెల్యేలకు నోటీసులు ప్రొసీజర్‌లో భాగమేనన్నారు రేవంత్ రెడ్డి







హైదరాబాద్ : బీఆర్ఎస్ కారు గుర్తుపై గెలిచి కాంగ్రెస్ పార్టీలో చేరిన 10 మంది ఎమ్మెల్యేలకు అసెంబ్లీ కార్యదర్శి నోటీసులు జారీ చేశారు. దానం నాగేందర్, కడియం శ్రీహరి, కాలే యాదయ్య, బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, తెల్లం వెంకట్రావు, పోచారం శ్రీనివాస్ రెడ్డి, సంజయ్ కుమార్, ప్రకాశ్ గౌడ్, గూడెం మహిపాల్ రెడ్డి, అరికెపూడి గాంధీకి నోటీసులు ఇచ్చారు. బీఆర్ఎస్ ఇచ్చిన ఫిర్యాదుపై లిఖితపూర్వకంగా వివరణ ఇవ్వాలన్నారు.

## తీన్మార్ మల్లన్న మా పార్టీనా, కాదా నిర్ణయించుకోవాలి: సీతక్క ఆగ్రహం



2లో

తీన్మార్ మల్లన్న గెలుపు కోసం చాలా కష్టపడ్డామన్న సీతక్క

పార్టీలో ఉన్నప్పుడు పార్టీ లైన్‌లో మాట్లాడాలని సూచన

కుల గణన నివేదికకు నిప్పు పెట్టడం దారుణమన్న మంత్రి

హైదరాబాద్ : సొంత పార్టీ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నపై తెలంగాణ మంత్రి సీతక్క ఆగ్రహం వ్యక్తం చేశారు. తీన్మార్ మల్లన్న తమ పార్టీకి చెందిన వారో కాదో ఆయనే నిర్ణయించుకోవాలని ఆమె అన్నారు.

# కేంద్రమంత్రి కుమారస్వామికి మంత్రి నారా లోకేశ్ కృతజ్ఞతలు

మొదటి పేజి తరువాయి

అక్కడే ఉన్న ఆయన తండ్రి, మాజీ ప్రధాని హెచ్‌డీ దేవగౌడను కలిసి ఆయన ఆశీస్సులు తీసుకున్నారు. ఆయన ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విశాఖ స్టీల్ ప్లాంట్ పునరుజ్జీవనానికి సుమారు రూ.12వేల కోట్ల నిధులు విడుదల చేసినందుకు కుమారస్వామికి లోకేశ్ కృతజ్ఞతలు తెలిపారు. ఏపీ ప్రజల సెంటిమెంట్ తో పాటు వేలాదిమంది కార్మికుల ఆందోళన, మనోభావాలను అర్థం చేసుకుని పెద్దమనసుతో సహకారం అందించారని కొనియాడారు. స్టీల్ ప్లాంట్ ను సందర్శించి అక్కడి పరిస్థితులను అధ్యయనం చేయడం, ఉత్పాదకత పెంపుదలకు చర్యలు చేపట్టడం, కార్మికుల సమస్యలను నేరుగా తెలుసుకోవడంలో మీ చొరవ శ్లాఘనీయమని అన్నారు. అనకాపల్లి వద్ద ప్రైవేటురంగంలో ఏర్పాటుకానున్న ఆర్సెలర్స్ మిట్టల్ అండ్ నిప్పాన్ స్టీల్స్ ఉక్కు పరిశ్రమ వల్ల ఏపీ యువతకు పెద్దఎత్తున ఉద్యోగావకాశాలు లభిస్తాయని మంత్రి లోకేశ్ తెలిపారు. ఈ పరిశ్రమ ఏర్పాటుకు కేంద్రం తరపున అవసరమైన అనుమతులను త్వరితగతిన మంజూరు చేయాలని కోరారు.

# గొంగడి త్రిషకు తెలంగాణ సర్కారు భారీ నజరానా

మొదటి పేజి తరువాయి

తొలి శతకంతో సత్తా చాటి ప్రపంచ రికార్డుతో మెరిసింది. లీగ్ దశలో భాగంగా స్కాట్లాండ్‌తో మ్యాచ్‌లో ఈ ఓపెనింగ్ బ్యాటర్ కేవలం 53 బంతుల్లోనే వంద పరుగుల మార్కు అందుకుంది. త్రిష ఇన్నింగ్స్‌లో పన్నెండు ఫోర్లతో పాటు.. నాలుగు సిక్సర్లు ఉండటం విశేషం. ఇక టోర్నీ ఆసాంతం నిలకడగా రాణించిన త్రిష మొత్తంగా 309 పరుగులు చేసింది. అంతేకాదు.. ఈ లెగ్‌స్పిన్నర్ ఏడు వికెట్లు కూడా తన ఖాతాలో వేసుకుంది. ఇక సౌతాఫ్రికాతో ఫైనల్లో 33 బంతుల్లో 44 పరుగులతో అజేయంగా నిలిచిన గొంగడి త్రిష.. మూడు వికెట్లతో మెరిసి భారత్ వరుసగా రెండోసారి చాంపియన్‌గా నిలవడంలో కీలకంగా మారింది. ఈ క్రమంలో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డుతో పాటు ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డును కూడా త్రిష సొంతం చేసుకుంది. అంతేకాదు.. ఐసీసీ 'టీమ్ ఆఫ్ ద టోర్నీ'లో నూ ఈ తెలుగుతేజానికి చోటు దక్కడం మరో విశేషం.

భద్రాద్రి అమ్మాయి -:-కాగా తెలంగాణలోని భద్రాద్రికి చెందిన త్రిషకు చిన్ననాటి నుంచే క్రికెట్ మీద మక్కువ. త్రిష ఈ స్థాయికి చేరడంలో ఆమె తండ్రి రామిరెడ్డిది ప్రధాన పాత్ర. కుమార్తె కోసం ఆయన ఎన్నో కష్టనష్టాలకోర్చి.. తన గారాలపట్టిని క్రికెటర్‌గా తీర్చిదిద్దారు. అందుకే తాను సాధించిన ప్రతి గొప్ప విజయానికి తండ్రికే అంకితం చేస్తుంది ఈ బంగారుతల్లి.

ఘన స్వాగతం -: మలేషియాలో ఐసీసీ టోర్నీ గించుకున్న త్రిష మంగళవారమే హైదరాబాద్‌కు చేరుకుంది. ఈ సందర్భంగా శంషాబాద్ విమానాశ్రయంలో హైదరాబాద్ క్రికెట్ సంఘం (హెచ్‌సీఏ) అధ్యక్షుడు అరశనపల్లి జగన్‌మోహన్ రావు ఘన స్వాగతం పలికారు. త్రిషతో పాటు భారత జట్టులో సభ్యురాలైన కేసరి ధృతి, టీమ్ హెడ్ కోచ్ నూషీన్ అల్ ఖదీర్, ట్రెయినర్ షాలిని కూడా నగరానికి చేరుకున్నారు. ఈ నలుగురినీ జగన్‌మోహన్ రావు సన్మానించారు. 19 ఏళ్ల త్రిష తన అద్భుత ఆటతీరుతో దేశం మొత్తం తెలంగాణ వైపు చూసేలా చేసిందని ఆయన ప్రశంసించారు. త్రిష, ధృతిలను ఆదర్శంగా తీసుకొని మరింత మంది అమ్మాయిలు అంతర్జాతీయస్థాయికి ఎదగాలని జగన్‌మోహన్ రావు ఆకాంక్షించారు. హెచ్‌సీఏ అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో చర్చించి వీరికి నగదు బహుమతిని ప్రకటిస్తామని ఆయన వెల్లడించారు. హెడ్ కోచ్‌గా నూషీన్ అల్ ఖదీర్‌కు, ప్లేయర్‌గా త్రిషకు ఇది వరుసగా రెండో వరల్డ్‌కప్ టైటిల్ కావడం విశేషం. 2023లో దక్షిణాఫ్రికాలో జరిగిన తొలి అండర్%-%19 టి20 ప్రపంచకప్‌లో విజేతగా నిలిచిన భారత జట్టుకు భారత మాజీ స్పిన్నర్ నూషీన్ హెడ్ కోచ్‌గా వ్యవహరించగా... త్రిష సభ్యురాలిగా ఉంది. 2025లోనూ నూషీన్ హెడ్ కోచ్‌గా కొనసాగగా... నిలకడగా రాణించిన త్రిష 'ప్లేయర్ ఆఫ్ ద టోర్నమెంట్' అవార్డును సాధించింది. కేసరి ధృతి కూడా విజేత జట్టులో సభ్యురాలిగా ఉన్నా ఆమెకు ఒక్క మ్యాచ్‌లోనూ ఆడే అవకాశం రాలేదు.

# భారత్ చేరుకున్న వలసదారుల విమానం

న్యూఢిల్లీ : అగ్రరాజ్యం అమెరికాలో కొత్తగా ఏర్పాటైన డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం అక్రమ వలసదారులపై ఉక్కుపాదం మోపుతోంది. అక్రమ వలసదారులపై మొదటి నుంచి కఠినంగా ఉంటున్న ట్రంప్.. అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత నుంచి వారి గుర్తింపు, తరలింపు ప్రక్రియను వేగవంతం చేశారు. ఈ క్రమంలో కొంతమంది భారతీయులను కూడా వెనక్కి పంపిన సంగతి తెలిసిందే. సరైన ధ్రువపత్రాలు లేకుండా, చట్టవిరుద్ధంగా తమ దేశంలోకి అడుగుపెట్టిన భారత పౌరులను ప్రత్యేక విమానంలో స్వదేశానికి పంపింది. దాంతో 205 మంది భారతీయులతో టెక్సాస్ నుంచి బయల్దేరిన అమెరికా సైనిక విమానం సీ-17 ఈరోజు మధ్యాహ్నం అమృత్‌సర్‌లోని ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టులో ల్యాండ్ అయింది. కాగా, ప్రత్యేక విమానంలో స్వదేశానికి వచ్చిన వారంతా పంజాబ్, దాని చుట్టుపక్కల రాష్ట్రాలకు చెందినవారని సమాచారం. అవసరమైన సోదాల అనంతరం వారిని విమానాశ్రయం నుంచి బయటకు పంపనున్నట్లు తెలుస్తోంది. ఇక రానున్న రోజుల్లో మరిన్ని విమానాలు అమెరికా నుంచి భారత్‌కు రానున్నాయని సంబంధిత అధికారులు వెల్లడించారు.ఇదిలాఉంటే... యూఎస్ హోంలాండ్ అధికారుల గణాంకాల ప్రకారం 20,407 మంది ఇండియన్స్ వద్ద సరైన ధ్రువపత్రాలు లేనట్లు తేలింది. వీరిలో 17,940 మందిని వెనక్కి పంపేందుకు తుది ఉత్తర్వులు జారీ చేశారు. 2,467 మంది ఈఆర్ఓ (ఎన్‌ఫోర్స్‌మెంట్ రిమూవల్ ఆపరేషన్స్) నిర్బంధంలో ఉన్నారు. మొదటి విడతలో భాగంగా 205 మందిని వెనక్కి పంపించారు.

## పాక్ ఆక్రమిత కశ్మీర్ లో అడుగుపెట్టనున్న హమాస్..

# అలర్ట్ అయిన ఇంటెలిజెన్స్

న్యూఢిల్లీ : పాలస్తీనా మిలిటెంట్ సంస్థ హమాస్ పాక్ ఆక్రమిత కశ్మీర్ లో అడుగుపెడుతోందనే వార్తలు కలకలం రేపుతున్నాయి. ఈ క్రమంలో భారత ఇంటెలిజెన్స్ వర్గాలు పూర్తిగా అప్రమత్తమయ్యాయి. కశ్మీర్ సంఘీభావ దినోత్సవంలో భాగంగా ఈరోజు పీవోకేలో 'అల్ అక్సా ఫ్లడ్స్' పేరుతో ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో హమాస్ కు చెందిన సీనియర్ నేత ప్రసంగించనున్నట్టు ప్రచారం జరుగుతోంది. రావల్‌కోట్ లోని సబీర్ స్టేడియంలో జరగనున్న ఈ కార్యక్రమంలో జైషే మొహమ్మద్, లష్కరే తోయిబా సంస్థల సీనియర్ నేతలు కూడా పాల్గొనబోతున్నారు. ఈ కార్యక్రమంలో హమాస్ ప్రతినిధి ఖలీద్ కద్దౌమి ప్రసంగిస్తారని కరపత్రాలు, ఇతర మార్గాల ద్వారా ప్రచారం చేస్తున్నారు. కశ్మీర్ లో పోరాటాన్ని పాలస్తీనాతో ముడిపెట్టి ఆయన మాట్లాడే అవకాశం ఉందని ఇంటెలిజెన్స్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఇదే అంశంపై కేంద్ర హోం మంత్రి అమిత్ షా నిన్న జమ్మూకశ్మీర్ పై హైలెవెల్ మీటింగ్ ను నిర్వహించారు. కౌంటర్ టెర్రరిజం ఆపరేషన్ల పరిస్థితిపై సమీక్ష నిర్వహించారు. కశ్మీర్ లో వాహన తనిఖీలను తీవ్రతరం చేయాలని ఆదేశించారు. 2024 ఆగస్టులో ఖతార్ రాజధాని దోహాలో హమాస్ నేతలతో లష్కరే తోయిబా ఉగ్రవాది సైఫుల్లా ఖలీద్ భేటీ అయ్యాడు. 2018లోనే ఆయనను ఉగ్రవాదుల జాబితాలో అమెరికా చేర్చింది. లష్కరే తోయిబా వ్యవస్థాపకుడు హాఫీజ్ సయీద్ కు ఖలీద్ సన్నిహితుడు.

## గాజాకు సంబంధించి 3 లక్ష్యాలు నిర్దేశించుకున్నాం

## :ట్రంప్ తో భేటీ తర్వాత నెతన్యాహు ప్రకటన



న్యూఢిల్లీ : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తో ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు భేటీ అయిన సంగతి తెలిసిందే. సమావేశం అనంతరం నెతన్యాహు మాట్లాడుతూ... హమాస్ తో యుద్ధం తర్వాత ఇజ్రాయెల్ మరింత బలంగా మారిందని చెప్పారు. తమ దేశంలో శాంతిని నెలకొల్పడానికి, ప్రజలకు సురక్షితమైన భవిష్యత్తును అందించడం కోసం గాజాకు సంబంధించి మూడు కీలక లక్ష్యాలను నిర్దేశించుకున్నామని తెలిపారు.

మూడు లక్ష్యాలు:

బందీలను విడుదల చేయడం, హమాస్ సైన్యాన్ని నాశనం చేయడం, తమ దేశానికి గాజా మరోసారి ముప్పు కల్పించకుండా చూసుకోవడం తాము నిర్దేశించుకున్న మూడు లక్ష్యాలని నెతన్యాహు తెలిపారు. మెరికాకు ఇప్పటి వరకు ఉన్న అధ్యక్షులలో ట్రంప్ తనకు గొప్ప మిత్రుడని నెతన్యాహు కొనియాడారు. యూఎస్ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలి విదేశీ నేతగా తనను వైట్ హౌస్ కు ఆహ్వానించినందుకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. రెండు దేశాల మధ్య మైత్రికి ఇది నిదర్శనమని చెప్పారు. అందుకే ఇజ్రాయెల్ ప్రజలు ట్రంప్ ను అమితంగా ఇష్టపడతారని తెలిపారు. యుద్ధాన్ని ఆపడానికి ట్రంప్ తన పరిధిని దాటి ప్రయత్నిస్తున్నారని నెతన్యాహు అన్నారు. తమ లక్ష్యాలను చేరుకోవడానికి అది ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు. మరోవైపు, ట్రంప్ మాట్లాడుతూ గాజా స్ట్రిప్ ను స్వాధీనం చేసుకుంటామని సంచలన వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే.

# గత దశాబ్దంలో మొబైల్, ఎలక్ట్రానిక్స్ తయారీ రంగం ఎలా మారిపోయిందో తెలుసా..?

మొదటి పేజి తరువాయి

గత దశాబ్దం లో భారతదేశ మొబైల్, ఎలక్ట్రానిక్స్ తయారీ రంగం ఎలా మారిపోయిందో ఒకసారి చూడండి.. అంటూ కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రి అశ్విని వైష్ణవ్ మేక్ ఇన్ ఇండియా కార్యక్రమం ద్వారా మొబైల్ తయారీ రంగంలో గత 10 సంవత్సరాలలో ప్రభుత్వం ఎంతవరకు పురోగతి సాధించిందో వివరించారు. దీనితో పాటు, ఎగు మతి రంగంలో పురోగతిపై ఆయన అనేక గణాం కాలను కూడా పంచుకున్నారు. 2014 సంవత్స రంలో దేశంలో కేవలం 2 మొబైల్ తయారీ యూనిట్లు మాత్రమే ఉండగా, నేడు ఆ సంఖ్య 300 దాటిందని మంత్రి అన్నారు. దీనితో పాటు, ఈ రంగంలో పెట్టుబడి, ఉత్పత్తిలో భారీ పెరుగుదల ఉందని వివరించారు. దీని కారణంగా భారతదేశం నేడు ప్రపంచ ఎలక్ట్రానిక్స్ తయారీలో అగ్రగామిగా ఎదుగుతోందన్నారు.

పదేళ్లలో ఎగుమతుల్లో భారీ పెరుగుదల..

2014లో మొబైల్ ఫోన్ తయారీ విలువ కేవలం రూ.18,900 కోట్లు మాత్రమేనని, 2023-24 ఆర్థిక సంవత్సరం నాటికి ఇది రూ.4,22,000 కోట్లకు పెరిగిందని అశ్విని వైష్ణవ్ అన్నారు.అంతేకాకుండా, 2014లో మొబైల్ ఎగుమతులు దాదాపు సున్నాగా ఉండగా, ఇప్పుడు అది రూ.1,29,000 కోట్లు దాటిందన్నారు.ప్రభుత్వం చేపట్టిన 'మేక్ ఇన్ ఇండియా', 'ఆత్మనిర్భర్ భారత్' కార్యక్రమాల కింద దేశంలో ఉత్పత్తి భారీగా పెరిగిందని.. భారతదేశం ఎలక్ట్రానిక్స్ తయారీకి ప్రధాన కేంద్రంగా మారిందని తెలిపారు.

'మేక్ ఇన్ ఇండియా' నుంచి ఆత్మనిర్భర్ వరకు..

భారతదేశం ఇప్పుడు మొబైల్ ఫోన్ల ఉత్పత్తిలోనే కాకుండా బొమ్మలు, రక్షణ పరికరాలు, ఎలక్ట్రిక్ వాహన మోటార్ల ఉత్పత్తిలో కూడా స్వావలంబన వైపు పయనిస్తోందని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ పేర్కొన్నారు. భారతదేశాన్ని ప్రపంచ తయారీ కేంద్రంగా మార్చడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్ ప్రకారం.. 1950






%-% 1990 మధ్య అమలు చేయబడిన కఠినమైన విధానాల కారణంగా తయారీ రంగం దెబ్బతింది.. కానీ 'మేక్ ఇన్ ఇండియా' దానిని పూర్తిగా మారుస్తోంది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో ఈ చొరవ భారతదేశంలో ఉత్పత్తిని పెంచడంలో, స్వావలంబనను ప్రోత్సహించడంలో, ఉపాధిని సృష్టించడంలో ముఖ్యమైన పాత్ర పోషి స్తోందని ఆయన అన్నారు.

దేశీయ ఉత్పత్తికి ప్రోత్సాహం..

గత దశాబ్దంలో మొబైల్ ఫోన్ తయారీ రంగం 12 లక్షలకు పైగా ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి అవకాశాలను సృష్టించిందని వైష్ణవ్ అన్నారు. ప్రభుత్వం ఇప్పుడు విలువను, వృద్ధిని మరింత లోతుగా తీసుకువెళ్లాలని లక్ష్యంగా పెట్టుకుందన్నారు. ఇందులో దేశీయంగా మరిన్ని భాగాలు, చిప్‌ల ఉత్పత్తి కూడా ఉందన్నారు. 'మేక్ ఇన్ ఇండియా' కార్యక్రమం కింద, ఛార్జర్, బ్యాటరీ ప్యాక్, USB కేబుల్, కీప్యాడ్, డిస్ప్లే అసెంబ్లీ, కెమెరా మాడ్యూల్, లిథియం-అయాన్ సెల్, స్పీకర్, మైక్రోఫోన్ వంటి అనేక భాగాలు ఇప్పుడు భారతదేశంలో తయారు చేయబడుతున్నాయని మంత్రి వైష్ణవ్ అన్నారు. మేక్ ఇన్ ఇండియా భారతదేశ ఎలక్ట్రానిక్స్ తయారీ రంగాన్ని బాగా బలోపేతం చేసిందన్నారు.

# జంప్ జిలానీలకు కొత్త టెన్షన్..! కేటీఆర్ వ్యాఖ్యలపై సీఎం రేవంత్ రెడ్డి ఏమన్నారంటే..

మొదటి పేజి తరువాయి

దీంతో వివరణ ఇచ్చేందుకు తమకు సమయం కావాలని కోరారు ఎమ్మెల్యేలు. ఫిరాయింపు ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోకుండా తెలంగాణ స్పీకర్ తాత్సారం చేస్తున్నారంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి వేసిన పిటిషన్‌పై గత శుక్రవారం విచారణ జరిపిన సుప్రీంకోర్టు .. ఈనెల 10లోగా స్పీకర్ కార్యాలయం సమాధానం చెప్పాలని ఆదేశించింది. సుప్రీంకోర్టు ఆదేశాలతో ఎమ్మెల్యేలకు నోటీసులు జారీ చేశారు శాసనసభ కార్యదర్శి..సోమవారం ఏడుగురు ఎమ్మెల్యేలకు సుప్రీంకోర్టు నోటీసులు జారీచేసింది. పోచారం శ్రీనివాస్‌రెడ్డి, బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, కాలె యాదయ్య, టీ ప్రకాశ్‌గౌడ్, అరికెపూడి గాంధీ, గూడెం మహిపాల్‌రెడ్డి, ఎం సంజయ్‌కుమార్‌పై అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిపింది సుప్రీంకోర్టు. ఆ ఎమ్మెల్యేలకు నోటీసులు జారీ చేసింది. ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావుపై అనర్హత వేటు వేయాలని గతంలో ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌ను, కేటీఆర్ దాఖలు చేసిన పిటిషన్‌ను కలిపి విచారిస్తామని ధర్మాసనం స్పష్టం చేసింది. ఈనెల 10న తదుపరి విచారణ జరగనుంది.

కేటీఆర్ ఏమన్నారంటే..

కాంగ్రెస్‌లో చేరిన 10 మంది ఎమ్మెల్యేలపై అనర్హత వేటు పడే వరకు తమ పోరాటం ఆగదన్నారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. ఈ ఏడాదిలోనే ఆ పది నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలు వస్తాయన్నారు. దీంతో ఫిరాయింపు ఎమ్మెల్యేలకు టెన్షన్ పట్టుకుంది. కొందరు ఎమ్మెల్యేలు తాము కాంగ్రెస్ కండువా కప్పుకోలేదంటున్నారు. పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తన క్యాంప్ ఆఫీస్‌లో ఇంకా కేసీఆర్ ఫొటోనే పెట్టుకున్నానని చెబుతున్నారు. ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ కూడా తన క్యాంప్ ఆఫీస్‌లో కేసీఆర్ ఫొటోనే ఉందంటున్నారు. అయితే అనర్హత వేటుకు భయపడి ఎమ్మెల్యేలు నెమ్మదిగా ప్లేట్ ఫిరాయిస్తున్నారని ఆరోపిస్తున్నారు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు. లేదంటే తమ క్యాంప్ ఆఫీస్‌లలో రేవంత్ రెడ్డి ఫొటో పెట్టుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి..

ఫిరాయింపు ఎమ్మెల్యేలకు నోటీసులపై.. ఉప ఎన్నికలు వస్తాయంటూ బీఆర్ఎస్ చేస్తున్న ప్రచారంపై సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. ఎమ్మెల్యేలకు నోటీసులు ప్రొసీజర్‌లో భాగమేనన్నారు రేవంత్ రెడ్డి. ఉప ఎన్నికల గురించి బీఆర్ఎస్ నేతల వ్యాఖ్యలు పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు. సిరిసిల్లలోనూ ఉప ఎన్నిక రావొచ్చన్నారు సీఎం రేవంత్ రెడ్డి. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలకు సోమవారం సుప్రీంకోర్టు నోటీసులు ఇవ్వగా.. మంగళవారం అసెంబ్లీ కార్యదర్శి నోటీసులు జారీ చేశారు. ఈ నోటీసులకు ఎమ్మెల్యేలు ఎలాంటి సమాధానం చెప్తారు. స్పీకర్ కార్యాలయం సంతృప్తి చెందుతుందా? సుప్రీంకోర్టు ఎలా స్పందిస్తుంది అన్న విషయం ఆసక్తికరంగా మారింది.

## కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తో మంత్రి నారా లోకేశ్ భేటీ

న్యూఢిల్లీ : కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ను రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ ఢిల్లీలోని ఆయన నివాసంలో ఈరోజు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ... ఈ ఏడాది ఆగస్టులో నిర్వహించబోయే అఖిల భారత విద్యా మంత్రుల సమ్మేళనంను ఏపీలో ఏర్పాటు చేసే అవకాశం కల్పించాల్సిందిగా కోరినట్లు తెలిపారు. విద్యా వ్యవస్థను బలోపేతం చేయడానికి ఏపీ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలకు మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశామన్నారు. విద్యారంగంలో కీలక సంస్కరణలపై చర్చించడానికి ఈ కాంక్లేవ్ ఒక వేదికగా ఉపయోగపడుతుందని మంత్రి పేర్కొన్నారు. గత ప్రభుత్వ ఆర్థిక దుర్వినియోగం, కేటాయించిన వనరులను తక్కువగా ఉపయోగించడం వల్ల ఏపీలో విద్యావ్యవస్థ కుంటుపడిందన్నారు. దీనివల్ల మౌలిక సదుపాయాల అభివృద్ధితో సహా కీలక రంగాల్లో పెద్దఎత్తున బకాయిలు ఉన్నాయని తెలిపారు. కేజీబీవీలు, నైపుణ్య విద్య, ఐసీటీ ఆధారిత అభ్యాసం, నాణ్యత పెంపుదలకు కేంద్రం నుంచి ఏపీకి నిధుల కేటాయింపులు పెంచాలని కోరారు. ఏపీలో ప్రాథమిక విద్యను బలోపేతం చేయడానికి ప్రతి పంచాయతీలో మోడల్ ప్రైమరీ స్కూళ్లను ఏర్పాటు చేసి భరోసా కల్పించాలని ప్రభుత్వం భావిస్తోందన్నారు. ఇందుకు అధిక బడ్జెట్ కేటాయింపు అవసరం అవుతాయని, 2025-26 బడ్జెట్ లో ఏపీకి అత్యధికంగా నిధులు కేటాయించాలని కోరామన్నారు.రాష్ట్రంలో పీఎం శ్రీ పథకం కింద ఏర్పాటైన పాఠ శాలలు అద్భుతమైన పురోగతిని కలిగి ఉన్నాయని తెలిపారు. ఈ కారణంగా తల్లిదండ్రులు, కమ్యూనిటీ సభ్యు లు, ప్రజా ప్రతినిధులు, వివిధ ప్రాంతాల నుంచి డిమాండ్ పెరుగుతోందన్నారు. పీఎం శ్రీ ఫేజ్ -1, 2 లలో కలిపి ఏపీలో ప్రతిపాదించిన 2,369 పాఠశాలలకు గాను 855కు మాత్రమే మంజూరయ్యాయని తెలిపారు. గతంలో సిఫార్సు చేసిన మిగిలిన 1,514 పాఠశాలలను ఫేజ్ %-% 3 పీఎం శ్రీలో మంజూరు చేయండి. ఏపీలో ఉన్నత విద్య అభివృద్ధికి పూర్వోదయ పథకం కింద పెద్ద ఎత్తున సాయం అందించండి. యూనివర్సిటీల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి రూ.3,229 కోట్లు, రాష్ట్రంలో 37 ప్రభుత్వ కళాశాల భవనాల నిర్మాణానికి రూ. 555 కోట్లు, ఇప్పటికే పనిచేస్తున్న డిగ్రీ కళాశాలల్లో క్లాస్ రూమ్స్, ల్యాబరేటరీలు, లైబ్రరీ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధికి రూ.330 కోట్లు మంజూరు చేయండి. కర్నూలు అబ్దుల్ కలాం ఉర్దూ యూని వర్సిటీ, ఒంగోలు ఆంధ్రకేసరి యూనివర్సిటీల్లో భవన నిర్మాణాలకు చెరో రూ.50 కోట్లు, రాష్ట్రంలో 10 మహిళా కళాశాలల ఏర్పాటుకు రూ.150 కోట్లు, రెండు మోడల్ డిగ్రీ కళాశాలల ఏర్పాటుకు రూ.30 కోట్లు, రూ. 250 కోట్లతో ఏఐ, రెన్యువబుల్ ఎనర్జీ, ఎమర్జింగ్ టెక్నాలజీస్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటుకు నిధులు కేటాయించాలని మంత్రికి లోకేశ్ విజ్ఞప్తి చేశారు. 4 మేజర్ యూనివర్సిటీల్లో ఇంక్యుబేషన్ హబ్ లను ఏర్పాటు చేసేందుకు రూ.20 కోట్ల చొప్పున రూ. 80 కోట్లు, హయ్యర్ ఎడ్యుకేషన్ ఫ్యాకల్టీ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ కు రూ. 50కోట్లు, ఎంపిక చేసిన యూనివర్సిటీల్లో ఇంటర్నేషనల్ స్టూడెంట్ హాస్టల్స్ నిర్మాణానికి రూ. 80కోట్లు, యూనివర్సిటీ హాస్టళ్లలో సౌకర్యాల మెరుగుదలకు రూ.180కోట్లు మంజూరు చేయాలని కోరారు. రీసెర్చి, ఇన్నొవేషన్, అకడమిక్ ఎక్సలెన్స్ హబ్ గా ఏపీని తీర్చిదిద్దేందుకు పూర్వోదయ పథకం కింద మొత్తంగా రూ.5,684 కోట్లు మంజూరు చేయాల్సిందిగా మంత్రి నారా లోకేశ్ విజ్ఞప్తి చేశారు.

## ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో అందరి చూపూ ఆ ఐదు స్థానాలపైనే..!

ఢిల్లీ : దేశ రాజధాని ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ఈ రోజు జరుగుతోంది. మొత్తం 70 నియోజకవర్గాల్లో ఆప్, బీజేపీ, కాంగ్రెస్, ఇతర పార్టీలతో పాటు స్వతంత్రులు 699 మంది పోటీ చేస్తున్నారు. మూడోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని ఆమ్ ఆద్మీ పార్టీ, పోగొట్టుకున్న ప్రాభవాన్ని తిరిగి పొందాలని కాంగ్రెస్ పార్టీ, ఈసారి ఎలాగైనా ఢిల్లీలో పాగా వేయాలని బీజేపీ హోరాహోరీగా ప్రచారం చేశాయి. అన్ని పార్టీలు శాయశక్తులా ప్రయత్నిస్తున్నాయి. ఉచితాలకు దూరంగా ఉండే బీజేపీ ఈ ఎన్నికల సందర్భంగా పలు ఉచిత పథకాలు ప్రకటించడం గమనార్హం. ఇక ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి, ఆప్ చీఫ్ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ ఎన్నికల ప్రచారంలో పలు సంచలన ఆరోపణలు చేయడం వివాదాస్పదంగా మారింది. ఈ క్రమంలోనే ఢిల్లీలోని ఐదు నియోజకవర్గాల్లో జరుగుతున్న పోలింగ్ పై అందరూ దృష్టి సారించారు.

అందరి చూపూ ఆ ఐదు స్థానాలపైనే..

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఐదు నియోజకవర్గాలపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. మాజీ సీఎం, ప్రస్తుత సీఎంలతో పాటు మాజీ డిప్యూటీ సీఎం పోటీ చేస్తున్న నియోజకవర్గాలు ఇందులో ఉన్నాయి.

న్యూఢిల్లీ

మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ మరోసారి న్యూఢిల్లీ నియోజకవర్గం నుంచి పోటీ పడుతున్నారు. అత్యంత ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న ఈ నియోజకవర్గంలో పార్టీ జెండా పాతాలని బీజేపీ, కాంగ్రెస్ పట్టుదలగా ఉన్నాయి. ఇందుకోసం ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి సాహిబ్ సింగ్ వర్మ కుమారుడు పర్వేశ్ సాహిబ్ సింగ్ వర్మను బీజేపీ బరిలోకి దించింది. ఢిల్లీ ముఖ్యమంత్రిగా తనదైన ముద్ర వేసిన దివంగత షీలా దీక్షిత్ ను గుర్తుచేసేలా కాంగ్రెస్ పార్టీ ఆమె కుమారుడు సందీప్ దీక్షిత్ ను నిలబెట్టింది. దీంతో మాజీ సీఎం వర్సెస్ మాజీ సీఎంల కుమారులుగా న్యూఢిల్లీ నియోజకవర్గం పోరు ఆసక్తికరంగా మారింది.

జంగ్ పుర

ఢిల్లీ మాజీ ఉప ముఖ్యమంత్రి మనీశ్ సిసోడియా జంగ్ పుర నుంచి బరిలోకి దిగారు. లిక్కర్ స్కాంలో జైలుపాలైన సిసోడియా తన పదవికి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. అనంతరం లిక్కర్ కేసులో బెయిల్ లభించడంతో సిసోడియా బయటకు వచ్చారు. సిసోడియాపై బీజేపీ తర్వీందర్ సింగ్ మార్వాను, కాంగ్రెస్ పార్టీ పర్హాద్ సూరిని నిలబెట్టాయి.

పర్వత్ గంజ్

2020లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పర్వత్ గంజ్ నుంచి మనీశ్ సిసోడియా పోటీచేసి గెలుపొందారు. అయితే, ఈసారి ఈ స్థానంలో ఆప్ అభ్యర్థిని మార్చింది. యూపీఎస్సీ ట్యూటర్ గా పేరొందిన అవధ్ ఓఝాను ఇక్కడ నిలబెట్టింది. బీజేపీ నుంచి రవీందర్ సింగ్ నేగి ఇక్కడ పోటీపడుతుండగా, కాంగ్రెస్ పార్టీ తరఫున ఛౌదరి అనిల్ కుమార్ బరిలోకి దిగారు.

కల్కాజీ

ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆప్ సీనియర్ నేత అతిశీ కల్కాజీ నియోజకవర్గం నుంచి పోటీపడుతున్నారు. బీజేపీ తరఫున రమేశ్ బిధూరి బరిలోకి దిగారు. ఈ నియోజకవర్గంలో ప్రధాన పోటీ వీరిద్దరి మధ్యే ఉండనుందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

బిజ్వాసన్

గతేడాది ఆమ్ ఆద్మీ పార్టీకి గుడ్ బై చెప్పి బీజేపీలో చేరిన ఢిల్లీ మాజీ మంత్రి కైలాశ్ గెహ్లాట్ బిజ్వాసన్ నియోజకవర్గ బరిలో నిలిచారు. ఇక్కడ ఆప్ నుంచి సురేంద్ర భరద్వాజ్ పోటీ పడుతుండగా, కాంగ్రెస్ పార్టీ దేవేంద్ర సెహ్రావత్ ను నిలబెట్టింది.

## తీన్మార్ మల్లన్న మా పార్టీనా, కాదా నిర్ణయించుకోవాలి: సీతక్క ఆగ్రహం

ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆయన గెలుపు కోసం తాము ఎంతో కష్టపడ్డామని ఆమె పేర్కొన్నారు. పార్టీలో ఉన్నప్పుడు పార్టీ లైన్‌లోనే మాట్లాడాలని సూచించారు. ఆయన ఏదైనా అంశాన్ని లేవనెత్తాలనుకుంటే పార్టీ నిర్వహించే సమావేశాలకు వచ్చి ప్రశ్నించవచ్చునని ఆమె అన్నారు. ఆయనకు ఎలాంటి అనుమానం ఉన్నా వచ్చి నిలదీయ వచ్చునన్నారు. కుల గణన నివేదికకు నిప్పు పెట్టడం దారుణమని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. కుల గణన నివేదిక తప్పుల తడక అని, దానిని తీన్మార్ మల్లన్న కాల్చివేసిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. బీసీలకు న్యాయం చేయాలనే ఆలోచన ప్రభుత్వానికి లేదని ఆయన విమర్శించారు. ఈ నేపథ్యంలో మంత్రి సీతక్క స్పందించారు. కుల గణనలో తప్పులు జరిగాయని విమర్శలు చేసిన బీఆర్ఎస్ నేతల వ్యాఖ్యలపై కూడా మంత్రి స్పందించారు. తలసాని శ్రీనివాస్ యాదవ్, పద్మారావు కుల గణనలో పాల్గొనలేదన్నారు. సర్వేలో భాగస్వాములు కాని వారికి మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు. దేశంలోనే తొలిసారి కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో కుల గణన చేసిందని, ఇది దేశానికి దిక్సూచి అని ఆమె అన్నారు.

## తనకు కేసీఆర్ ఫోన్ చేశారనే వార్తలపై ఈటల రాజేందర్ స్పందన

హైదరాబాద్ : బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ కు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నుంచి ఫోన్ కాల్ వెళ్లిందని... మళ్లీ కలిసి పని చేద్దామని కేసీఆర్ పిలిచారనే ప్రచారం సోషల్ మీడియాలో జోరుగా సాగుతోంది. ఈ ప్రచారంపై ఈటల స్పందించారు. ఇదంతా తప్పుడు ప్రచారమేనని ఈటల కొట్టిపడేశారు. తానంటే గిట్టని వాళ్లు, సోషల్ మీడియాలో ఉండే సైకోలు, శాడిస్టులు మాత్రమే ఇలాంటి తప్పుడు ప్రచారాలు చేస్తారని ఆయన మండిపడ్డారు. ఈ ప్రచారంలో నిజం లేదని స్పష్టం చేశారు. బీఆర్ఎస్, కేసీఆర్ గురించి తాను స్పష్టంగా తన అభిప్రాయాలను చెపుతున్నప్పటికీ... కావాలనే తనపై దుష్ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తనపై తప్పుడు ప్రచారం చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటానని హెచ్చ రించారు. పార్టీలు మారడం అనేది పిల్లల ఆటకాదని ఈటల వ్యాఖ్యానించారు. తామంతా బాధ్యత గల పొలిటీషియన్లు అని చెప్పారు. వాళ్లది వాళ్ల పార్టీ, తమది తమ పార్టీ అని అన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ ను ఓడించి, తెలంగాణలో బీజేపీని అధికారంలోకి తీసుకురావడమే తన లక్ష్యమని చెప్పారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వేలో సరైన సమాచారం లేదని... ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించిన కులగణనలో కూడా శస్త్రీయత లోపించిందని విమర్శించారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి సీఎంగా ఉన్నప్పుడే బీసీ-ఈ గ్రూపు తీసుకొచ్చారనేది తప్పుడు వాదన అని ఈటల అన్నారు. అంతకు ముందే కొన్ని ముస్లిం కులాలు బీసీ-బీ గ్రూపులో ఉన్నాయని చెప్పారు. తెలంగాణలో ప్రస్తుతం ఉన్న కులా లను గుర్తించిన తర్వాతే కులగణన చేయాలని డిమాండ్ చేశారు. ఇలాంటివి చేయకుండా కులగణన పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందని విమర్శించారు. ఇదంతా డైవర్షన్ పాలిటిక్స్ లో భాగమేనని... దీనివల్ల ప్రజలకు ఉపయోగం లేదని చెప్పారు. విద్యార్థిగా ఉన్నప్పుడు తాను విద్యార్థి సంఘాలలో చురుకుగా ఉండేవాడినని ఈటల తెలిపారు. సోషల్ వెల్ఫేర్ హాస్టల్ లో తాను చదువుకున్నానని... విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం ఎన్నో ఉద్యమాల్లో పాల్గొన్నానని చెప్పారు. విద్యార్థుల హక్కుల కోసం ఎప్పుడూ నిలబడతానని అన్నారు. ఎంతో నిబద్ధతతో రాజకీయాలు చేస్తున్న వ్యక్తిని తానని చెప్పారు.

# ఇకపై తెలుగులోనే జీవోలు.. చంద్రబాబు ప్రభుత్వ కీలక నిర్ణయం

మొదటి పేజి తరువాయి



ఏకంగా ప్రభుత్వ పాఠశాలల్లో పూర్తిగా ఇంగ్లీషు మాధ్యమంలోనే బోధన జరిగేలా వివాదాస్పద నిర్ణయం తీసుకున్నారని విమర్శలు వెల్లువెత్తాయి. ఆ సమయంలో తన ఆందోళనలను, అభ్యంతరాలను వ్యక్తం చేసిన అప్పటి ప్రతిపక్ష నేత, ప్రస్తుత ముఖ్య మంత్రి తెలుగు భాషను కాపాడు కోవాలని పిలుపునిచ్చారు. తాను అధికారం లోకి వస్తే తెలుగు మాధ్యమానికి ప్రాధాన్య మిస్తానని హామీ ఇచ్చారు. అంతేకాకుండా ప్రభుత్వ జీవోలు కూడా తెలుగులో ఉండేలా చేస్తానన్నారు. అప్పటి హామీని సీఎం హోదాలో చంద్రబాబు నెరవేర్చారు. తెలుగు భాష వెలుగులు పంచేలా ఇకపై రాష్ట్రంలో జారీ అయ్యే ప్రభుత్వ ఉత్తర్వులు (జీవో) తెలుగులో కూడా వెలువరించాలని తాజాగా నిర్ణయం తీసుకున్నరు. బుధవారం రాష్ట్ర చరిత్రలోనే తొలిసారిగా మొట్టమొదటి తెలుగు జీవో విడుదల చేశారు. హోంశాఖ జారీ చేసిన ఈ జీవో ద్వారా ఓ ఖైదీ పెరోల్ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఇక నుంచి ఏపీ ప్రభుత్వ ఉత్తర్వులు అన్నీ తెలుగులో కూడా ఉండాలని ప్రభుత్వం ఆయా శాఖలకు సూచించింది. ముందుగా ఇంగ్లీషులో జీవో విడుదల చేస్తామని, తర్వాత రెండు రోజులకు తెలుగులో జీవో వెలువరిస్తామని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. అంతేకాకుండా ప్రతి జీవో ప్రజలు తెలుసుకునేలా పబ్లిక్ డొమైన్ లో అందుబాటులో ఉంచాలని సూచించింది. ఫలించిన బాబు కృషి గత ప్రభుత్వంలో ఎక్కువగా జీవోలను రహస్యంగా జారీ చేసేవారని ఆరోపణలు ఉన్నాయి. ఇంటర్నెట్ లో కూడా జీవోలు అందుబాటులో ఉండటం లేదని అప్పట్లో టీడీపీ విమర్శలు చేసింది. ఇప్పుడు ఆ పద్ధతికి పూర్తిగా చరమగీతం పాడింది. ఇక తెలుగులో కూడా జీవోలు విడుదల కానుండటంతో ప్రభుత్వ పాలన వ్యవహారాలు, ఉత్తర్వులపై ప్రజలు సంపూర్ణంగా అవగాహన పెంచుకోవచ్చననే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ప్రస్తుతం ఇంగ్లీషులో జీవోలు వస్తుండటం వల్ల 90 శాతం మంది అర్థం చేసుకోలేకపోతున్నారని అంటున్నారు. భవిష్యత్ లో తెలుగులో కూడా జీవోలు అందుబాటులో ఉండటంతో ఎవరూ తప్పుగా పొరబడాల్సిన ఇబ్బంది కూడా ఉండదని అంటున్నారు.

# అగ్ని బాధిత కుటుంబాలకు జెకెసిటీ ఆధ్వర్యంలో ఇంటి నిర్మాణ సామాగ్రి వితరణ మానవ సేవే మాధవ సేవ: జమాల్ ఖాన్




ఎటపాక(జనం రిపోర్టర్ ):అల్లూరి సీతారామరాజు జిల్లా ఎట్టపాక మండలం నల్లకుంట గ్రామానికి చెందిన ఉయిక ఇరమయ్య,తెల్లం రాములమ్మ ఇద్దరి ఇళ్ళు అగ్నిప్రమాదానికి గురై ఆహుతి కావడంతో కట్టుబట్టలతో వారి కుటుంబాలు రోడ్డున పడ్డాయి ఇదే తరహాలో గన్నవరం గ్రామానికి చెందిన కారం రవి ఇల్లు కూడా అగ్నిప్రమాదానికి గురై కాలిపోయింది.ఈ విషయాన్ని గ్రామస్తులు జేకే సి టి ఛైర్మెన్ ప్రముఖ ఆయుర్వేద వైద్యులు మహమ్మద్ జమాల్ ఖాన్ దృష్టికి తీసుకు వెళ్ళారు. ఆయన వెంటనే స్పందించి మంగళవారం బాధిత కుటుంబాల వద్దకు నేరుగా వెళ్లి ఒక్కో ఇంటి నిర్మాణానికి కావలసిన సిమెంట్ రేకులు ఇనుప పైపులు అందజేశారు. ప్రకృతి విపత్తులు వరదలు అగ్ని ప్రమాదాలు జరిగి కుటుంబాలు ఆర్థికంగా దెబ్బతింటున్న నేపథ్యంలో తనకు తోచింది బాధిత కుటుంబాలకు అందిస్తున్నానని ఎవ్వరు కూడా తీర్చలేని నష్టం వాటిల్లందని కాలి బూడిదైపోయిన ఇంటి నిర్మాణం సామాగ్రి తో పాటు నిత్యవసర వంట సామాగ్రి బట్టలు మంచాలు వంటివి కాలిపోవడంతో వారి బాధ వర్ణనాతీతమన్నారు. గ్రామంలో పురుషులు అందరూ మంచి అలవాటులతో కుటుంబాలను పోషించుకోవాలని మద్యం జోలికి పోవద్దని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ దొంతుమంగేశ్వరరావు, ఎన్ సూర్యనారాయణ చౌదరి, మాజీ ఎంపీటీసీ, కణితి మధు,శివ కనకరాజు సర్పంచ్ గౌరీ దేవి పేట, తెల్లం జంపన్న, కొమరం నాగేశ్వరరావు అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

## చలో హైదరాబాద్ పోస్టర్లు విడుదల చేసిన దళిత నాయకులు




మడకశిర (జనం రిపోర్టర్ ):ఎస్సీ వర్గీకరణ అమలు కోసం జాతీయ దళిత ముద్దుబిడ్డ మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 7వ తేదీన హైదరాబాద్ మహానగరంలో నిర్వహించే లక్షల డప్పులు వేల గొంతులు సంస్కృతిక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ ముఖ్య నాయకులు చలో హైదరాబాద్ పోస్టర్లు ఆవిష్కరించారు.ఈక్రమంలో మొదటి తరం దళిత సీనియర్ నాయకుడు బిహెచ్ రాయుడు, మెలవాయి సర్పంచ్ రంగనాథ్, ఆర్ అనంతపురం సర్పంచ్ శివన్న,గుడిబండ మండలానికి చెందిన కొంకల్లు శివన్న,కేకాతి శివరాజ్ తదితర దళిత నాయకులు పాల్గొన్నారు.

## పట్ట పగలే పబ్లిక్ గా అక్రమ ఇసుక రవాణా








నార్పల,అరికట్టే నాధుడే లేడా(జనం రిపోర్టర్ ):నార్పల మండలంలో అడ్డు అదుపు లేకుండా అక్రమ ఇసుక రవాణా చేపడుతున్నారు.పట్ట పగలే నడి పట్టణంలో ట్రాక్టర్లతో అక్రమ ఇసుక రవాణా చేపడుతున్నారు. సంబంధిత అధికారులు ఎవరు కూడా అక్రమ ఇసుక రవాణాపై నోరు మెదపడం లేదని మండల ప్రజలు,రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.వాగులు వంకలు నదుల ప్రాంతం నుంచి అత్యధికంగా అక్రమ ఇసుక రవాణా చేపడుతుండడంతో బోరుబావులలో నీరు ఎండిపోతున్నదని రైతన్నలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## మండలంలో హెచ్ శోధన పల్లి రైతు సేవా కేంద్రంలో




**(జనం రిపోర్టర్ ): కంది కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగినది కంది కొనుగోలు ధర 7,550 /- క్వాంటల్ కు గాను ఏపీ మార్క్ఫెడ్ - అనంతపురం వారి తరపున తుంపెర ఆంజనేయ స్వామి సహకార సంఘము వారు కొనుగోలు చేయడం జరుగుతుంది. ఖరీఫ్ 2024 కాలంలో కంది సాగు చేసిన రైతులు సంబంధిత రైతు సేవ కేంద్రాలలో కందుల అమ్మకం కొరకు రిజిస్ట్రేషన్ చేసుకొనవలెను రిజిస్టర్ చేసుకున్న రైతులు కంది పంట కోత తర్వాత కంది శాంపుల్స్ ను తేమశాతము మరియు క్వాలిటీని చెక్ చేయడానికి రైతు సేవ కేంద్రం కి తీసుకొని రావలెను. ఇప్పటివరకు నార్పల మండలంలో 30 మంది రైతులు కంది కొనుగోలు కొరకు రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగినది రిజిస్ట్రేషన్ చేసుకున్న రైతులు సంబంధిత రైతు సేవ కేంద్రాలను కందుల అమ్మకాల కొరకు సంప్రదించవలెను. కందుల కొనుగోలు కేంద్రమును రైతులు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరడమైనది.మండల వ్యవసాయ అధికారి సి. చన్న వీర స్వామి నార్పలజి**

# ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం గెలుపుకు సమిష్టిగా కృషి చేద్దాం

### ట్రైబల్ మినిస్టర్ గుమ్మిడి సంధ్యారాణి



రాజవొమ్మంగి,రంపచోడవరం (జనం రిపోర్టర్ ):అల్లూరి జిల్లా రంపచోడవరంలో ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో రంపచోడవరం నియోజకవర్గ ఎమ్మెల్యే మిరియాల శిరీష విజయభాస్కర్ అధ్యక్షతన ఎన్డీయే కూటమి పార్టీల శ్రేణులతో ఎమ్మెల్సీ ఎన్నికలపై బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి అల్లూరి జిల్లా ఇన్చార్జి మంత్రి వర్యులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ,గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి ముఖ్య అతిథిగా హాజరయ్యారు తొలుత ఆమెకు ఎమ్మెల్యే దంపతులు పుష్పగుచ్ఛాలు అందజేసి సభా ప్రాంగణానికి ఘనంగా ఆహ్వానించారు అనంతరం ఈ కార్యక్రమంలో ట్రైబల్ మినిస్టర్ గుమ్మిడి సంధ్యా రాణీ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే రంపచోడవరం నియోజకవర్గం విస్తీర్ణంలో అతి పెద్దదని,నియోజకవర్గంలో ఎమ్మెల్సీ ఓటర్లను నమోదు చేయడంలో కీలక పాత్ర పోషించిన కూటమి పార్టీ




శ్రేణులు కృషికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఈ నియోజకవర్గంలో ఎమ్మెల్సీ ఓటర్లు సుమారు 4660 ఓట్లు ఉన్నాయని,ఎమ్మెల్యే శిరీషదేవి ఆధ్వర్యంలో 11 మండలాల్లో ఉన్న ఎన్డీయే కూటమి పార్టీల నాయకుల సహకారంతో కలిసి తిరిగి ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం కి మీ అమూల్యమైన ఓటును వరుస సంఖ్య ఒకటిపై వేసి గెలిపించాలని కోరారు వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో,పట్టభద్రుల ఎన్నికల్లో నాలుగు ఎమ్మెల్సీలను కైవసం చేసుకున్న విషయాన్ని ఆమె గుర్తు చేసారు ఈ ఎన్నికల్లో కూడా అందరూ సమిష్టిగా కష్టపడి రాజశేఖరం గెలుపుకు కృషి చేయాలని,అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం దేశ ప్రధాని నరేంద్ర మోడీ సహకారంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు,జనసేన పార్టీ అధ్యక్షులు,రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సారథ్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రగతి పథంలో నడుస్తుందని ఆమె పేర్కొన్నారు అనంతరం ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం మాట్లాడుతూ అందరూ నా గెలుపుకు కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పట్టభద్రుల పరిశీలకులు దాడి రత్నాకర్,నియోజకవర్గ పరిశీలకులు చెల్లుబోయిన శ్రీనివాసరావు,మాజీ శాసనసభ్యులు వంతల రాజేశ్వరి,చిన్నం బాబురమేష్,శీతంశెట్టి వెంకటేశ్వరరావు,జిసిసి డైరెక్టర్ గొర్లె సునీత,బిజెపి నాయకులు బుల్లి కొండలు దొర,భారతి,జనసేన నాయకులు కుర్ల రాజశేఖర్,ఎన్డీయే కూటమి పార్టీల 11 మండలాల అధ్యక్షులు,కార్యదర్శులు,క్లస్టర్,యూనిట్ ఇన్చార్జిలు,మండల,నియోజకవర్గ,రాష్ట్ర స్థాయి ముఖ్యనాయకులు,కార్యకర్తలు,అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మహిళ కార్మికురాలికి న్యాయం చేసిన

### -బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్...



కుత్బుల్లాపూర్ (జనం రిపోర్టర్ ):కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని గాంధీనగర్ ఇండస్ట్రీ ఏరియాలో "శ్రీ జీవన్ పాలిమర్ కంపెనీ లో మహిళ కార్మికురాలు గత కొన్ని సంవత్సరాల నుండి పని చేయడం జరుగుతుంది... శ్రీ జీవన్ పాలిమర్ కంపెనీ లో పాత మేనేజ్ మెంట్ వెళ్లిపోవడంతో కొత్త మేనేజ్ మెంట్ రావడంతో కంపెనీలో పని చేస్తున్న మహిళా కార్మికురాలకు రావాల్సిన గత 2023, సంవత్సరం డిసెంబర్ నెల వేతనం రావాల్సి ఉండగా ఏదో రకంగా మభ్యపెడుతూ ఇబ్బందులకు గురి చేస్తూ మహిళ కార్మికురాలను బయటకు పంపించేవారు.. మహిళ కార్మికరాలకు ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే మనకు న్యాయం చేస్తారో అని తోటి కార్మికుల ద్వారా తెలుసుకొని బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ అతని గురించి తెలుసుకొని రవిసింగ్ ఆఫీస్ వద్దకు వెళ్లి మహిళ కార్మికురాలికి జరిగిన అన్యాయం గురించి చెప్పుకున్నారు.. ఆ తర్వాత వెంటనే స్పందించిన, రవిసింగ్ హుటాహుటిన, 'శ్రీ జీవన్ పాలిమర్ కంపెనీ దగ్గరికి వెళ్లి మేనేజ్ మెంట్ తో మాట్లాడి మహిళ కార్మికురాలికి రావలసిన వేతనం గురించి పలుమార్లు చర్చించి, మహిళ కార్మికురాలకి గత 2023, సంవత్సరం డిసెంబర్ నెల వేతనం ఇప్పించడం జరిగింది... మహిళ కార్మికురాలు మాట్లాడుతూ నాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవిసింగ్ కి నా తరపున, మా కుటుంబ సభ్యుల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు..

## ప్రాథమిక ఉన్నత పాఠశాల విద్యార్థులకు నూతన మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలి

### పాలకుర్తి విజయ్ కుమార్



వరంగల్ (జనం రిపోర్టర్ ):నూతన మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని వరంగల్ జిల్లా అంతర్జాతీయ మానవ హక్కుల ఆర్గనైజేషన్ ప్రతినిధులు డిమాండ్ ఈరోజు వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల హెడ్ క్వార్టర్ లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్నం భోజనం విద్యార్థులకు నూతన మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని అంతర్జాతీయ మానవ హక్కుల ఆర్గనైజేషన్ వరంగల్ జిల్లా అధ్యక్షులు వరంగల్ జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటర్ కమిటీ మెంబర్ పాలకుర్తి విజయ్ కుమార్ మరియు అలాగే అంతర్జాతీయ మానవ హక్కుల ఆర్గనైజేషన్ వరంగల్ జిల్లా మహిళా అధ్యక్షురాలు గడ్డం సుభద్ర పాఠశాలను సందర్శించారు ఈ పాఠశాలలో ఆరో తరగతి నుండి పదో తరగతి వరకు విద్యార్థులను మెను విషయాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని పరిశీలించారు. నూతన మెనూ ప్రకారము విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని మెనూ కచ్చితంగా అమలు చేయాలని భోజనం తయారు కోసం నాణ్యమైన వస్తువులను వినియోగించుకోవాలని సూచించారు. పాఠశాల ఇన్చార్జి హెడ్మాస్టర్ తో మాట్లాడుతూ మధ్యాహ్నం భోజనం కోసం తయారు చేసిన వంట పదార్థాలను పరిశీలించారు. వంట వంట సిబ్బంది చూసి శుభ్రతతో ఉండాలని పరిశుభ్రత పాటించాలని మధ్యాహ్నం భోజనం తోపాటు రోజు వారిగా మెనూ సక్రమంగా పాటించాలని రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా మెనూ ప్రకారం విద్యార్థులకు న్యాయమైన భోజనం అందించాలని అంతర్జాతీయ మానవ హక్కుల ఆర్గనైజేషన్ వరంగల్ జిల్లా మహిళా అధ్యక్షురాలు గడ్డం సుభద్ర, వరంగల్ జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటర్ కమిటీ మెంబర్ పాలకుర్తి విజయ్ కుమార్, పాఠశాల ఇన్చార్జి హెడ్మాస్టర్ అలాగే ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బీసీ కులగణనతో సామాజిక న్యాయం..

### ఇచ్చిన మాట నిలబెట్టుకున్న రాహుల్ గాంధీ..
### బీసీల,ముదిరాజుల అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి కట్టుబడి ఉన్నారు...
### ముదిరాజులని బీసీ డి నుంచి బీసీ ఏ లోకి మార్చడనికి కృషి...
### నీలం మధు ముదిరాజ్..నర్సాపూర్ లో ముదిరాజ్ సంకల్ప భేరి సభ..
### హత్నూర వద్ద ఘన స్వాగతం పలికిన మత్స్యకారులు..
### రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం..





(జనం రిపోర్టర్ ):ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన బీసీ కుల గణన తో బీసీలకు సామాజికంగా, రాజకీయంగా న్యాయం జరుగుతుందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు.బుధవారం నర్సాపూర్ పట్టణంలో సాయి కృష్ణ గార్డెన్ లో ముదిరాజ్ సంక్షేమ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముదిరాజ్ సంకల్ప భేరి సభకు ఆయన తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ గారితో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా బీసీ కులగణన తో బీసీలకు సామాజికంగా, ఆర్థికంగా రాజకీయంగా



లబ్ధి చేకూరుతుందన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు ముఖ్యంగా ముదిరాజులకు పెద్ద ఎత్తున అవకాశాలు లభించనున్నాయని తెలిపారు. ఈ అవకాశాన్ని ముదిరాజ్ సోదరులు వినియోగించుకుని రాజకీయంగా ఎదగాలని సూచించారు. బీసీ కులగణన చేయడంతో బీసీల జనాభాలో ముదిరాజ్ ల శాతం తెలంగాణ రాష్ట్రంలోనే ఎక్కువగా ఉందని తేలిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముదిరాజ్ ల అభివృద్ధికి కట్టుబడి ఉన్నారన్నారు. చాలా రోజులుగా ముదిరాజ్ సోదరులు కోరుతున్న బీసీ డీ నుంచి బీసీ ఏ లోకి మార్చే డిమాండ్ ను సీఎం దృష్టికి తీసుకుని వెళ్లడం జరిగింది అని మన దీర్ఘ కాలిక డిమాండ్ పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. దేశంలో ఎక్కడలేని విధంగా బీసీ కులగణనను నిర్వహించినందుకు రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గార్ల చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. బీసీ కులగణన నిర్వహించి బీసీలకు రాజకీయ అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తున్న కాంగ్రెస్ పార్టీ దేశ,రాష్ట్ర నాయకత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,రాష్ట్ర మంత్రివర్గానికి తెలంగాణ బీసీ సమాజామంతా రుణపడి ఉంటుందని స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో నిర్వాహకులు ముదిరాజ్ సంక్షేమ సమితి సభ్యులు బానిస నారాయణ, బాలు గారి నర్సింలు, సురేష్,రమేష్, సంగారెడ్డి జిల్లా మత్స్యశాఖ డైరెక్టర్లు నారబోయిన శ్రీనివాస్ సూరారం నాగేష్ గ్యారల శ్రీనివాస్, సుంకర బోయిన మహేష్, స్థానిక నాయకులు మాజీ జడ్పీటీసీలు సంతోష్, ఆంజనేయులు, కరే కృష్ణ, సందీప్, అంజనేయులు, సుజాత సత్యం, మనిదీప్, రాజేందర్, కిష్టయ్య,అశోక్, పలు గ్రామ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు, సభ్యులు, యువకులు, మత్స్యకారులు, తదితరులు పాల్గొన్నారు.

## వికసిత్ భారత్ వైపు అడుగులు!

### వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి



వరంగల్ (జనం రిపోర్టర్ ): భారతీయ జనతా పార్టీ నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ ఆధ్వర్యంలో నేడు అమరవీరుల స్తూపం దగ్గర నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి పాల్గొని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి అనంతరం మాట్లాడుతూ....... ఇది 140 కోట్ల మంది భారతీయుల ఆకాంక్షలు నెరవేర్చే బడ్జెట్. ప్రతి భారతీయుడి కలలను నెరవేర్చే బడ్జెట్ ఇది. ఈ బడ్జెట్ తో పొదుపు, పెట్టుబడులు పెరుగుతాయని ఆశాభావం వ్యక్తంచేశారు. ఈ పద్దు దేశాన్ని వికసిత్ భారత్ వైపు అడుగులు వేయిస్తుందని పేర్కొన్నారు. కానీ ఈ బడ్జెట్ మాత్రం ప్రజల జేబులు నింపేందుకు, సేవింగ్స్ పెంచేందుకు ఉద్దేశించింది" అని పేర్కొన్నారు. కొత్త ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు, విశ్వకర్మలు, మహిళలు, స్వయంసహాయక సంఘాలు, ఎం,ఎస్ ,ఎం ,ఈ ,లు, భారీ వ్యాపార సంస్థల అవసరాలు తీర్చేలా ఇండియా పోస్ట్ పనిచేస్తుందని తెలిపారు. 50 కోట్ల రూపాయలతో విద్యారంగం కోసం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌లో సెంటర్ ఫర్ ఎక్సలెన్స్ ఏర్పాటు చేస్తున్నట్టు ప్రకటించారు . రానున్న ఐదేళ్లలో మెడికల్ కాలేజీలు, ఆస్పత్రులలో వైద్య సీట్లు 75 వేలకు పెంచాలనే లక్ష్యంతో వచ్చే సంవత్సరం కొత్తగా 10వేల అదనపు సీట్లు తీసుకురానున్నట్టు తెలిపారు. ఉచితాల పేరుతో ప్రజలను మాయ చేసే వాళ్లకు కేంద్ర ప్రభుత్వ




బడ్జెట్ కేటాయింపులు మింగుడు పడడం లేదన్నారు. బడ్జెట్ కేటాయింపులు ప్రతిపక్షాలకు, కొన్ని వర్గాలకు భయం కలిగించిందని, అమెరికా డీప్ స్టేట్, చైనా,పాకిస్తాన్, కమ్యూనిస్టులు, నేరగాళ్లు, మాఫీయా లకు దేశం అంటే ద్వేషం నింపుకున్న ప్రతి ఒక్కరిని ఈ బడ్జెట్ భయపెట్టిందన్నారు. 12 లక్షల వరకూ ఇన్కమ్ టాక్స్ లేదని తెలిసిన కోట్లాదిమంది ప్రజలు ఆనందంలో ఉంటే ప్రతిపక్షాలు మాత్రం ఈ విషయాన్ని జీర్ణించుకోలేక దుఃఖంలో ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వడ్డేపల్లి నరసింహ రాములు, రాష్ట్ర ఓబీసీ మోర్చా అధికార ప్రతినిధి గడ్డం ఆంజనేయులు,పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రామచందర్ రెడ్డి,ఆబోతు రాజు యాదవ్, నర్సంపేట పట్టణ మాజీ కౌన్సిలర్లు శీలం రాంబాబు,జుర్రు రాజు,బోడ గోల్యా,జిల్లా కౌన్సిల్ సభ్యులు పొదిల్లా రామచందర్, నల్లబెల్లి మండల అధ్యక్షులు తడుక వినయ్, దుగ్గొండి మండల అధ్యక్షులు నేదురు రాజేందర్, ఖానాపూర్ మండల అధ్యక్షులు రాధారపు అశోక్, నెక్కొండ మండల అధ్యక్షులు నాయిని అశోక్, సీనియర్ నాయకులు ఠాకూర్ రవీందర్ సింగ్, కూనమల్ల పృథ్వీరాజ్, శీలం సత్యనారాయణ, కొంపెల్లి రాజేందర్, నియోజకవర్గ బిజెపి నాయకులు జూలూరు మనీష్ గౌడ్, వరంగల్ జిల్లా మహిళా మోర్చా నాయకురాలు సూత్రపు సరిత, నర్సంపేట పట్టణ మరియు నియోజకవర్గ బిజెపి నాయకులు, బీజేవైఎం నాయకులు, కార్యకర్తలు, బూత్ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

# అజ్ఞాతం వీడి, జనజీవన స్రవంతిలో కలవండి...!

## వనం వీడి జనంలోకి వచ్చేలా కుటుంబ సభ్యులు చూడాలి....

## పోలీస్ కమీషనర్ శ్రీ ఎం శ్రీనివాస్....



రామగుండం(జనం రిపోర్టర్ ): రామగుండం:ఫిబ్రవరి 05. రామగుండం పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్, డీసీపీ మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్ లతో కలిసి వెళ్లి బెల్లంపల్లి మండలం చంద్రవేల్లి గ్రామం జాడి భాగ్య అలియాస్ పుష్ప , జాడి వెంకటి మావోయిస్టు దంపతుల తల్లి మల్లమ్మ ను, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా పుష్ప తల్లి మల్లమ్మ తో పాటు కుటుంబ సభ్యుల ప్రస్తుత స్థితిగతులతో పాటు వారి ఆరోగ్య పరిస్థితిపై సీపీ అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులకు దుప్పట్లు, నిత్యావసర సరకులను



పోలీసు అధికా రులు అందజేశారు. ఏదైనా ఆరోగ్య సమస్య ఏర్పడితే వైద్య చికిత్సలు అందించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు.జాడి పుష్ప , జాడి వెంకటి లు మావోయిస్టు దంపతులు, 1999 లో అజ్ఞాతంలోకి వెళ్లడం జరిగింది.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ...వనం వీడి జనంలోకి వచ్చేలా చూడాలని ,లొంగిపోతే ప్రభుత్వం నుండి అన్ని ఏర్పాట్లు చేస్తామని మావోయిస్టు పుష్ప తల్లి మల్లమ్మ, అన్న ఆవుల గంగారాం లను కోరడమైనది. ఎన్నో ఏళ్లుగా అజ్ఞాతంలో వుంది మావోయిస్టు పార్టీలో పని చేసి సాధించింది శూన్యమని, ఇకనైనా పుష్ప అజ్ఞాతం వీడి జనంలోకి రావాలని, ప్రస్తుత రోజుల్లో మావోయిస్టులకు ప్రజాదరణ తగ్గిందని, ఇవే కాకుండా అజ్ఞాత జీవితం గడుపుతున్న మావోయిస్టులు ఆరోగ్య సమస్యలతో పాటు వ్యక్తిగత సమస్యలను ఎదుర్కొంటున్నారని, ఇటీవల కాలంలో అనేక మంది మావోయిస్టులు పోలీసుల ఎదురుకాల్పుల్లో హత మయ్యారని, అదేవిధంగా ఆయుధాలు వీడి జనజీవన స్రవంతిలో కలిస్తే వారిపై ఉన్న రివార్డ్ పాటు ప్రభుత్వం నుంచి వచ్చే ప్రయోజ నాలు అందేలా కృషిచేస్తామని సీపీ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం లో మంచిర్యాల డిసిపి భాస్కర్ , బెల్లంపల్లి ఏసిపి రవికుమార్, బెల్లంపల్లి రూరల్ సీఐ ఆఫజలొద్దీన్, తాళ్ళగురిజాల ఎస్ఐ రమేష్, తదితర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్‌సీ వర్గీకరణ అసెంబ్లీలో ఆమోదించినందుకు జన నేతల చిత్రపటాలకు పాలాభిషేకం....



రామగుండం:(జనం రిపోర్టర్ ):రామగుండం:ఫిబ్రవరి 05. ఎస్‌సీ వర్గీకరణ అసెంబ్లీలో ఆమోదించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు కి, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ ల చిత్రపటాలకు పాలాభిషేకం, బాణాసంచా కాల్చి సీట్లు పంపిణీ.30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం ద్వారా దళితుల జీవితాల్లో



చీకటి తొలగిన రోజు దళిత జీవితాల వర్గీకరణ ద్వారా వెలుగులు నింపిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు కి, రామగుండం శాసనసభ్యులు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ ల చిత్రపటాలకు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు తిప్పారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేయడం జరిగింది...అనంతరం బాణాసంచా కాల్చి మిఠాయిలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మేయర్ బంగి అనిల్ కుమార్, మహంకాళి స్వామి హాజరై మాట్లాడుతూ.. గత 30 సంవత్సరాల పోరాటం ద్వారా ఎన్నో ఉద్యమాలు చేసిన ఘనత మందకృష్ణ మాదిగదేనని వారు కొనియాడారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం బిల్లును ఆమోదించడం జరిగింది, వర్గీకరణ దేశంలోనే మొట్టమొదటిసారిగా చేసిన రాష్ట్రంగా చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి దక్కుతుంది. ఎస్‌సీ వర్గీకరణకు కమిషన్ ఇచ్చిన సూచన మేరకు తదుపరి చర్యలు చేపట్టేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందన్నారు. బీఆర్ఎస్ దళిత వ్యతిరేక పార్టీ అని, దళితున్ని ముఖ్యమంత్రి చేస్తానని మోసం చేసిన పార్టీ బీఆర్ఎస్ అని, దశాబ్దాలుగా వర్గీకరణ కోసం మాదిగ, మాదిగ ఉపకులాలు ఎదురు చూస్తున్నాయన్నారు . ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలకు ప్రజలు సహకరించాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# రామగుండంలో మసూద్ స్మారక క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం...

## క్రికెట్ మ్యాచ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మనాలి ఠాకూర్...



రామగుండం(జనం రిపోర్టర్ ):రామగుండం:ఫిబ్రవరి 05. రామగుండం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మసూద్ స్మారకార్థం క్రికెట్ టోర్నమెంట్ రాయదండి గ్రామంలో ఘనంగా ప్రారంభమైంది. ఈ టోర్నమెంట్‌ను రామగుండం నియోజకవర్గ స్థాయి నాయకులు ఎం.డి. వాసిమ్ ఆధ్వర్యంలో నిర్వహించారు.క్రికెట్ టోర్నమెంట్‌కు ముఖ్య అతిథిగా రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ సతీమణి మనాలి ఠాకూర్ హాజరై, తొలి టాస్ వేయడంతో మ్యాచ్ ప్రారంభమైంది. ఈ సందర్భంగా మనాలి ఠాకూర్ మాట్లాడుతూ, క్రీడలు యువతలో శారీరక మరియు మానసిక వికాసానికి ఎంతగానో దోహదపడతాయని, ఈ రకమైన టోర్నమెంట్లు కొత్త టాలెంట్‌ను వెలికితీసేందుకు మంచి అవకాశం కల్పిస్తాయని అన్నారు. అలాగే, మసూద్ కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలను గుర్తుచేసుకుంటూ, ఆయన



స్ఫూర్తిగా ఈ టోర్నమెంట్ నిర్వహించడం ఎంతో అభినందనీయమని పేర్కొన్నారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గడ్డం తిరుపతి, పాలకుర్తి మండల ప్రెసిడెంట్ ముక్కెర శ్రీనివాస్, ఎండి గౌస్ బాబా, ప్రేమ్, చింటూ, రవి, మెరాజ్, నరేష్, శారు స్థానిక నాయకులు, క్రికెట్ ప్రేమికులు, యువత పెద్ద ఎత్తున హాజరై టోర్నమెంట్‌కు భవ్యమైన ప్రారంభాన్ని అందించారు.

# ఆత్మకూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఇంటర్ విద్యాధికారి



ఆత్మకూరు వనపర్తి ప్రతినిధి (జనం రిపోర్టర్ ):ఆత్మకూర్ జూనియర్ కళాశాలలో వనపర్తి జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి అంజయ్య బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇంటర్ ప్రాక్టికల్ ఎగ్జామినేషన్ పరీక్ష హాల్లో పరిశీలించారు. ఉదయం జరిగిన పరీక్షలలో ఎంఎల్ టి కేజీబీవీ విద్యార్థిని అస్వస్థతకు గురైన విషయము తెలుసుకున్న ఇంటర్ జిల్లా విద్యాధికారి ప్రభుత్వ ఆస్పత్రి కి వెళ్లి విద్యార్థిని పరామర్శించారు.



అస్వస్థతకు గల కారణాలను పాఠశాల సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. బాలికకు మెరుగైన వైద్య సహాయం అందించాలని వైద్యులను ఆయన కోరారు. తర్వాత మధ్యాహ్నం నిర్వహించిన ఇంటర్ ప్రాక్టికల్స్ ఎగ్జామినేషన్ హాళ్లను తనిఖీ చేయడం జరిగినది ఇట్టి కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎం భాగ్యవర్ధన్ రెడ్డి సీనియర్ అధ్యాపకులు టీజే విశ్వేశ్వర్ జమ్మన్న , సునీల్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బలహీన వర్గాల అభివృద్ధే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ధ్యేయం....

## -కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు పెండ్యాల మహేష్...



రామగుండం:(జనం రిపోర్టర్ ):రామగుండం:ఫిబ్రవరి 05. అంతర్గాం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు, రామగుండం నియోజకవర్గం శాసనసభ్యులు ఎమ్మెస్ రాజ్ ఠాకూర్ నాయకత్వంలో, బీసీ సెల్ మండల అధ్యక్షులు బరుపటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బాలసంచాలు కాల్చి, స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు నిర్వహించడం జరిగింది.అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు పెండ్యాల మహేష్ మాట్లాడుతూ... భారత్ జోడో యాత్ర ద్వారా దేశవ్యాప్తంగా ఉన్నటువంటి బలహీనవర్గాల



కష్టాలు తెలుసుకున్న అగ్ర నాయకులు రాహుల్ గాంధీ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వస్తే తప్పకుండా కులగనను చేపిస్తామని, బీసీ డిక్లరేషన్ లో చెప్పిన విధంగా ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటామని చెప్పిన నేపథ్యంలో, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడ్డ సంవత్సర కాలంలోనే బీసీ కులగనన చేపట్టి అదే విధంగా కొన్ని ఏళ్లుగా ఉన్నటువంటి ఎస్సీ వర్గీకరణకు సంబంధించిన అంశాన్ని కూడా అసెంబ్లీలో తీర్మానించడం సంతోషదాయకం అని, లిక్కర్ రాణి కవిత ట్విట్టర్ పిట్ట కేటీఆర్ బీసీలకు, బహుజనులకు జరుగుతున్న న్యాయాన్ని చూసి ఓర్చుకోలేక దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా, దొంగే దొంగ అన్నట్టు గా వారు వ్యవహరిస్తున్న తీరు ఖండిస్తున్నామని తప్పకుండా ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి, నాయకత్వంలో మన ప్రాంత మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు,నాయకత్వంలో మన శాసనసభ్యులు బీసీ బిడ్డ అనునిత్యం బీసీల కోసం పనిచేసే రాజ్ ఠాకూర్ నాయకత్వంలో తప్పకుండా ప్రతి బహుజనుడికి న్యాయం జరిగే వరకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఓబిసిసెల్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు పెండ్యాల మహేష్ ,అంతర్గా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్రు హనుమాన్ రెడ్డి, మాజీ ఎంపీపీ జిల్లా అధికార ప్రతినిధి ఉరిమెట్ల రాజలింగం, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మడ్డి తిరుపతి గౌడ్, రెండు మండలాల కోఆర్డినేటర్ గాదె సుధాకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి సత్తయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తాజా మాజీ ఎంపీటీసీ కొక్కెర రమేష్ యాదవ్ ,మాజీ సర్పంచ్ తమ్మన వేణి కొమురెల్లి యాదవ్, రామగుండం డైరెక్టర్ పనగంటి సత్యనారాయణ ,గుంట లక్ష్మణ్, గుంట బాపు, బరపటి తిరుపతి, మద్రి రాజ్ కుమార్, లగిశెట్టి రాకేష్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు శ్యామ్, సంతోష్, ఊరేటి మహేష్ అధిక సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# పవిత్రమైన జర్నలిస్టు వృత్తికి కళంకం తీసుకురావద్దు

## టి యు డబ్ల్యు, జే ఐ జే యు రాష్ట్ర కార్యదర్శి గుండ్రాతి మధు గౌడ్



ఆత్మకూరు వనపర్తి జిల్లా ప్రతినిధి(జనం రిపోర్టర్ ): జర్నలిస్టుల వృత్తి ఎంతో పవిత్రమైందని ఆ వృత్తికి కళంకం తీసుకువచ్చే పనినీ చేయకూడదని టి యు డబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండ్రాతి మధు గౌడ్ అన్నారు. బుధవారం ఆత్మకూర్ లోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో ఆత్మకూర్ మండలాలకు సంబంధించిన ఐజేయు టియుడబ్ల్యూజే సభ్యత్వాల నమోదు కార్యక్రమాన్ని ఆయన జిల్లాఇంచార్జీల తో కలిసి లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మధు గౌడ్ మాట్లాడుతూ సమాజంలో నేడు జర్నలిస్టులు విలువలు రోజురోజుకు దిగజారిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకనాడు జర్నలిస్టులకు ఎంతో గౌరవం ఉండేదని



కొంతమంది జర్నలిస్టుల వల్ల సమాజంలో ఈ వృత్తికి అగౌరవం ఏర్పడుతుందని ఆరోపించారు. గత కొన్ని సంవత్సరాల నుండి టియుడబ్ల్యూజే ఐజేయు యూనియన్ జర్నలిస్టుల సమస్యల కోసం అనేక పర్యాయాలు పోరాటాలు చేసి సఫలీకృతమైందన్నారు. జర్నలిస్టుల పేరుతో ఎక్కువమంది అక్రమ వసూళ్లకు పాల్పడటం ఈ మధ్యలో చూస్తున్నామని అన్నారు. జర్నలిస్ట్ అంటే సమాజానికి ప్రభుత్వానికి వారధిగా ఉండాలని సూచించారు. జర్నలిస్ట్ విలువలు తగ్గించే వారిపట్ల టియుడబ్ల్యూజే సభ్యులు అప్రమత్తంగా ఉండాలన్నారు. నిజమైన జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు, ఇండ్ల స్థలాలు, నివాస గృహాలు, ఉచిత వైద్యం' విద్యా అందించేందుకు రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస రెడ్డి వినలేని కృషి చేస్తున్నారని అన్నారు.జర్నలిస్టులుగా కొనసాగుతూ కళంకం తీసుకువచ్చే వారి పట్ల ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి మాధవరావు, జాతీయ కౌన్సిల్ మాజీ సభ్యులు మాల్యాల బాలస్వామి, సీనియర్ జర్నలిస్టు పూర్ణ రెడ్డి, వార్త దినపత్రిక స్టాఫ్ రిపోర్టర్ విజయ్, అమరచింత ఆత్మకూర్ మండలాల సీనియర్ జర్నలిస్టులు పాల్గొన్నారు.

# ఫుడ్ పాయిజన్ తో అస్వస్థత గురైన కస్తూర్బా గాంధీ విద్యాలయ బాలికలు

## ఆత్మకూరు ప్రభుత్వాసుపత్రిలో చికిత్స

## బాలికలను పరామర్శించిన బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు



వనపర్తి జిల్లా (జనం రిపోర్టర్ ):ఆత్మకూరు మండల కేంద్రంలోని బాలకృష్ణపూర్ కస్తూర్బా గాంధీ విద్యాలయంలో విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ కు గురై ఇద్దరు బాలికలు ఆత్మకూరు ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ ఘటన తెలుసుకున్న బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మనోహర్ గౌడ్ నా ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి చికిత్స పొందుతున్న బాలికలను పరామర్శించారు. వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులను కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ ఘటన రాష్ట్ర ప్రభుత్వానికి ఎంతో సిగ్గుచేటు తక్షణమే ఈ ఫుడ్ పాయిజన్ పట్ల పై ఉన్నత అధికారులతో విచారణ జరిపించి సమీక్ష చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బీజైవైఎం నాయకులు ఏబీవీపీ నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర మొత్తంలో గురుకులాలలో కస్తూరిబా గాంధీ హాస్టల్లో సంక్షేమ గురుకుల హాస్టల్లలో ఇదే పరిస్థితి కొనసాగుతుందని ఆరోపించారు.ఇకనైనా ఈ రాష్ట్ర ప్రభుత్వం సిగ్గు తెచ్చుకొని విద్యార్థులకు నాణ్యమైన భోజనం విద్య వైద్యం ఎలాంటి అవకతవకలు జరగకుండా జరపాలని వారు డిమాండ్ చేశారు. అలాగే పాఠశాల యాజమాన్యంతో మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజెపి మండల అధ్యక్షులు అశోక్ భూపాల్, అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ నాయకులు సాయి కుమార్, ఉదయ్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతమైన స్కేటింగ్ క్రీడాకారులకు బీజేపీ నేత కందుల సంధ్యారాణి ఘన స్వాగతం..




రామగుండం:(జనం రిపోర్టర్ ):రామగుండం:ఫిబ్రవరి 05. తమిళనాడు లోని మధురైలో 24న జాతీయ స్పీడ్ స్కేటింగ్ చాంపియన్ షిప్ 2025 పోటీలు జరుగగా స్కేటింగ్ పోటీల్లో విజయాన్ని సాధించి మొదటి






సారి గోదావరిఖని ప్రాంతానికి విచ్చేసిన విద్యార్థులకు, బీజేపీ రామగుండం ఇన్‌చార్జ్ కందుల సంధ్యారాణి ఘనంగా స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా సంధ్యారాణి మాట్లాడుతూ ..24న జాతీయ స్పీడ్ స్కేటింగ్ 2025 తమిళనాడు స్టేట్ లోని మధురైలో నిర్వచించగా, అందులో మన తెలంగాణ టీమ్ 4 స్థానం దక్కించుకున్నందుకు ఈ సందర్భంగా హర్షం వ్యక్తం చేసారు...విజేతల విజయాన్ని ప్రశంసిస్తూ, క్రీడలు శారీరక, మానసిక అభివృద్ధికి ఎంతో ఉపయోగకరమని ఆమె అన్నారు.మన ప్రాంతానికి చెందిన విద్యార్థులు స్కేటింగ్‌లో ప్రతిభ కనబరచి గెలుపొందడం గర్వకారణం అని, క్రీడల్లో భాగస్వామ్యం విద్యార్థులకు ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుంది అన్నారు. బీజేపీ ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహించడానికి కట్టుబడి ఉంది" అని తెలిపారు.మన తెలంగాణ రాష్ట్రం నుండి 38 మంది విద్యార్థులు పాల్గొనగా, అందులో మన గోదావరిఖని ప్రాంతం నుండి తెలంగాణ స్టేట్ సెక్రటరీ తరుణ్ కిషోర్ ఎస్ టీ కె అకాడమీ కోచ్ రామ్ విఘ్నేష్ అధ్వర్యంలో 8 మంది విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొని, పలువురు విద్యార్థులు మెడల్స్ సాధించడం జరిగిందన్నారు.. శ్రీనిధి, గీతిక్, సాయి రశిత గోల్డ్ మెడల్స్ సాధించగా, సహస్ర,అక్షయసాయి, హ్మాన్వి, అకీరా నందన్,సాయి రశిత బ్రౌన్ మెడల్స్ సాధించారనీ తెలియజేసారు..ఇందులో అకీరా నందన్, సాయి రశిత విద్యార్థులు ఇంటర్ నేషనల్ కి సెలక్ట్ కావడం విశేషం అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ప్రోత్సహిస్తున్నతెలంగాణ స్టేట్ సెక్రటరీ తరుణ్ కిషోర్ ఎస్ టీ కె అకాడమీ కోచ్ రామ్ విఘ్నేష్ గర్లని అభినందించారు..ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మెరుగు హనుమంతు గౌడ్, కోమల మహేష్, కుర్ర రాజేందర్, రాకేష్, ప్రవీణ్, అపర్ణ, పద్మ మచ్చవిశ్వాస్ తదితరులు పాల్గొన్నారు.

# కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ గెలుపుకు సహకరించాలి



రేపల్లె (జనం రిపోర్టర్ ):ఉమ్మడి కృష్ణ గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎం ఎల్ సి కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ గెలుపును కాంక్షిస్తూ రేపల్లె తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొన్న దూ టీటీడీ బోర్డు మెంబర్ ఎం ఎల్ సి ఎన్నికల పరిశీలకులు జంగా కృష్ణమూర్తి , అనగాని శివప్రసాద్ , కృష్ణ పశ్చిమ డెల్టా ప్రాజెక్టు కమిటీ చైర్మన్ పంతాని మురళీధరరావు , టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గూడపాటి శ్రీనివాసరావు మరియు రేపల్లె నియోజకవర్గ టీడీపీ - జనసేన - బీజేపీ పార్టీల నాయకులు...

# నేటి నుంచి విజ్ఞాన్ మహోత్సవ్

## 3 రోజుల పాటు అలరించనున్న జాతీయ స్థాయి వేడుకలు..

పొన్నూరు(జనం రిపోర్టర్ ):చేబ్రోలు మండలం వడ్లమూడిలోని విజ్ఞాన్స్ యూనివర్సిటీ ప్రతిష్టాత్మకంగా నిర్వహించే జాతీయ స్థాయి విజ్ఞాన్ మహోత్సవ్ 18వ ఎడిషన్‌కు ఏర్పాట్లు పూర్తయ్యాయని వర్సిటీ వైస్ చాన్స్‌లర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వైస్ చాన్స్‌లర్ మాట్లాడుతూ 18వ ఎడిషన్ విజ్ఞాన్ మహోత్సవ్ కార్యక్రమాన్ని నేటి నుంచి మూడు రోజుల పాటు అత్యంత వైభవంగా నిర్వహించనున్నామని పేర్కొన్నారు. జాతీయస్థాయిలో ప్రతి ఏటా విజ్ఞాన్ మహోత్సవాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. నేటి కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా ఇండియన్ సింగర్, మ్యూజిక్ కంపోజర్ డాక్టర్ సాలూరి కోటేశ్వరరావు ( కోటి), ఇండియన్ మ్యూజిక్ కంపోజర్ అండ్ ప్లేబాక్ సింగర్ ఎస్.ఎస్.థమన్, గౌరవ అతిథిగా మాజీ ఇండియన్ వాలీబాల్ ప్లేయర్ మన్యం తులసి రెడ్డి హాజరవుతారని వెల్లడించారు. రెండో రోజు కార్యక్రమానికి ఇండియన్ యాక్టర్, డైరక్టర్, స్క్రీన్ రైటర్, హీరో విశ్వక్ సేన్, హీరోయిన్ ఆకాంక్ష శర్మ, యాక్టర్ అభిమన్యు సింగ్ విచ్చేస్తున్నారని పేర్కొన్నారు. చివరి రోజు జరిగే ముగింపు కార్యక్రమానికి ఇండియన్ ఫిల్మ్ డైరక్టర్, స్క్రీన్ రైటర్ కే.ఎస్.రవీంద్ర (బాబీ), 2024 పారాలింపిక్స్ బ్రాంజ్ మెడలిస్ట్, ఇండియన్ పారా పిస్టల్ షూటర్, అర్జున అవార్డీ రుబినా ఫ్రాన్సిస్ రానున్నారని తెలియజేసారు. విజ్ఞాన్ మహోత్సవ్‌లో పాల్గొనేందుకు దేశవ్యాప్తంగా ఆయా రాష్ట్రాల నుంచి 50వేల మంది విద్యార్థులు తరలి రానున్నారని వెల్లడించారు. విజ్ఞాన్ మహోత్సవ్ పోటీల విజేతలకు రూ.15 లక్షలకు పైగా బహుమతులను అందజేస్తామని తెలిపారు.







### 80 ఈవెంట్ల నిర్వహణ

విజ్ఞాన్స్ యూనివర్సిటీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మహోత్సవ్‌లో మొత్తం 80 ఈవెంట్లను నిర్వహించనున్నారు. తొలుత నిర్వహించే స్పోర్ట్స్ ఫీట్‌లో వాలీబాల్, బాస్కెట్‌బాల్, కబడ్డీ, టేబుల్ టెన్నిస్, చెస్, అథ్లెటిక్స్, త్రోబాల్, ఫుట్‌బాల్, హాకీ, తైక్వాండో, ఖోఖో, ట్రాక్ అండ్ ఫీల్డ్ ఈవెంట్స్, యోగాసన వంటి తదితర క్రీడాంశాల్లో జాతీయస్థాయిలో విద్యార్థులకు పోటీలు ఉంటాయని చెప్పారు. వీటితోపాటు మ్యూజిక్, లిటెరరీ, స్పాట్‌లైట్, డాన్స్, డ్రమాటిక్స్ అండ్ ఫిల్మ్ మేకింగ్, ఫ్యాషన్, ఫైన్ ఆర్ట్స్, కల్చరల్స్, థియేటర్ ఆర్ట్స్ వంటి తదితర రంగాలను కలుపుకుని సాంకేతిక, సాంస్కృతికాంశాల్లో జాతీయస్థాయిలో పోటీలు ఉంటాయని వివరించారు. దేశవ్యాప్తంగా విద్యార్థులంతా ఈ అవకాశాన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో విజ్ఞాన్స్ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, సీఈవో డాక్టర్ మేఘన కూరపాటి ( ఎమ్మెస్, ఎఫ్.పీ.ఓఎస్), వైస్ చాన్స్‌లర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు పాల్గొన్నారు.

## బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో,ఉద్యోగం ,చట్టసభల్లో 56% రిజర్వేషన్ కల్పించాలని కోరుతూ ఎమ్మార్వో ముప్పు కృష్ణకు వినతి పత్రం




వరంగల్ (జనం రిపోర్టర్ ):దేశంలో బీసీల కుల జనగణన కోసం అసెంబ్లీలో తీర్మానం చేయాలనీ, స్థానిక సంస్థల ఎన్నికల్లో కుల గణన ప్రకారం 56 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలనీ కోరుతూ నల్లబెల్లి తహిసిల్దార్ కు మెమోరాండం ఇచ్చిన బీసీ హక్కుల సాధన సమితి.దేశంలో రిజర్వేషన్ల పరిమితిని ఎత్తేసి కుల జనగణన చేయడానికి రాష్ట్రపతి ఉత్తర్వులను ఇప్పించాలనీ,కుల జనగణన ప్రకారమే విద్యా, ఉద్యోగాలలో, చట్టసభల్లోనూ ఎవరి వాటా వారికి ఇవ్వాలని కోరుతూ తెలంగాణ అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపాలనీ బీసీ హక్కుల సాధన సమితి మండల కో కన్వీనర్ మేడిపల్లి రాజు గౌడ్, పాండవుల రాంబాబు నేతృత్వంలో నల్లబెల్లి తహిసిల్దార్ ద్వారా దేశ ప్రధాన మంత్రి, రాష్ట్ర ముఖ్యమంత్రి కి పంపాలని కోరుతూ తహిసిల్దార్ కు పది డిమాండ్లతో కూడిన మెమోరాండం ఇవ్వడం జరిగింది, ఎలాంటి కుల జన గణన చేయకుండానే 103వ రాజ్యాంగ సవరణ చేసి ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను అమలు చేస్తున్న మోడీ ప్రభుత్వం, ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం 2021లో జరపవలసిన కులజన లెక్కల సర్వే కరోనా వలన వాయిదా వేయడం జరిగింది. కాబట్టి ఈ 2025 లో కులజనగణన చేసి, రిజర్వేషన్ల పరిమితిని ఎత్తేసి,ఎవరి దామాషా ప్రకారం వారికి రిజర్వేషన్లు కల్పించాలని, చట్టసభలలో, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలలో, ప్రయివేటు రంగాల్లో ఎవరి వాటా వారికి ఇవ్వాలని, ప్రధానమంత్రి ఆవాజ్ యోజన పథకం కింద బీసీలకు పదిలక్షల రూపాయలతో పక్కా ఇండ్ల పథకం అమలు చేయాలనీ, బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ వర్గాల పిల్లలకు నర్సరీ నుంచి పీజీ వరకు, కార్పొరేట్ పాఠశాలల్లో, కళాశాలలో యూనివర్సిటీలలో పూర్తిగా ఫీజులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చెల్లించే విధంగా చట్టసవరణ చేయాలనీ, ఆర్థికాభివృద్ధికోసం బీసీలకు చేతి వృత్తులు, చిరు, మధ్యతరగతి వ్యాపారులకు,చిన్న,మధ్యతరహా పరిశ్రమలు, మల్టిపుల్ పరిశ్రమలకు ఐదు లక్షల నుంచి కోటి రూపాయల వరకు 50% సబ్సిడీతో ఋణాలివ్వాలి, అన్ని రోగాలకు, శస్త్ర చికిత్సలకు నాణ్యమైన ఉచిత వైద్యం అందించాలనీ, తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల కుల గణన ప్రకారం 56% రిజర్వేషన్లు అమలు చేయాలని,నగరపంచాయితీ మున్సిపల్, కార్పొరేషన్, జిల్లా పరిషత్ చైర్మన్ లలో 56%పదవులివ్వాలనీ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో నల్లబెల్లి మండల కో కన్వీనర్ లు మేడిపల్లి రాజు, పాండవుల రాంబాబు, బత్తిని మల్లయ్య,నానెబోయిన నరేష్ ,కోల లింగయ్య,బూస కుమారస్వామి,హరీష్ , తదితరులు పాల్గొన్నారు .

## కార్మిక హక్కులను కాలరాసే కేంద్ర ప్రభుత్వ లేబర్ కోడ్స్ ను నిలిపివేయాలి




రేపల్లె (జనం రిపోర్టర్ ):కార్మిక హక్కులను హరించే కేంద్ర ప్రభుత్వ లేబర్ కోడ్స్ ను వ్యతిరేకిస్తు సిఐటియు నిరసనలి రేపల్లె బస్ స్టాండ్ సెంటర్ లో కార్మికులుకు నష్టంచేస్తు కేంద్రప్రభుత్వ తీసుకువచ్చినా లేబర్ కోడ్స్ దగ్ధం చేసి నిరసన తెలిపారు.ఈ కార్యక్రమంలో సిఐటియు బాపట్ల జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్.మజుందార్,జిల్లా అధ్యక్షులు సిహెచ్.మణిలాల్ మాట్లాడుతూలి కార్మికులు పోరాడి సాధించుకున్న 29కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం రద్దుచేసి,కార్మికులకు ప్రమాద భరితమైన 4 లేబర్ కోడ్స్ ను అమలుచేసే దానికోసం 2019లో వేతనాలు కోడ్,2020లో పారిశ్రామిక సంబంధాలు కోడ్,సామాజిక భద్రత కోడ్ , వృత్తిభద్రత ఆరోగ్యం మరియు నేచర్ అఫ్ వర్క్ కోడ్ తీసుకొచ్చింది,కార్మిక సంఘాలు తీవ్రంగా వ్యతిరేకించిన కార్మిక హక్కులు కాలు రాసే దానికోసం కేంద్ర బిజెపి ప్రభుత్వం లేబర్ కోడ్స్ ని అమలు చేయాలని,కార్పొరేట్ సంస్థలకి ఊడిగం చేయటం కోసం ఈ లేబర్ కోడ్స్ ని అమలుచేయాలని లక్ష్యంగా పెట్టుకోవడం కార్మికుల హక్కులను కాలరాయడం తప్ప మరొకటికాదని సిఐటియు తీవ్రంగా అభ్యంతర వ్యక్తంచేస్తుంది.స్వాతంత్రం పూర్వం నుంచి పోరాడి సాధించుకున్న కార్మికుల కనీసహక్కులను కాలరాస్తూ కార్మికుల్ని కట్టుబానిసలుగా కార్పొరేట్లకు అందలం ఎక్కించేందుకు కార్మికులను పనిదోపిడీనీ మరింత తీవ్రతరం చేసేందుకు ఈ లేబర్ కోడ్స్ తీసుకొచ్చారని,కొత్త యూనియన్ల రిజిస్ట్రేషన్ లను 45రోజుల్లో పూర్తి చేయాలన్న నిబంధనలను నిలుపుదల చేయటం సామ్సంగ్ కార్మికులు తమిళనాడులో భారీపోరాటం చేసి విజయం సాధించారు,కార్మికులను ఈ కోడ్స్ ని అడ్డుపెట్టుకొని హైయర్ %ఒ% ఫైర్ పద్ధతులో ఇష్టం వచ్చినట్లు తొలగించడం ఫిక్స్ టర్మ్ ఎంప్లాయ్మెంట్తో నోటీసు ఇవ్వకుండా బెనిఫిట్స్ ఇవ్వకుండా తొలగించడం,వందమంది పైన కార్మికుల పనిచేస్తున్న కంపెనీల లే ఆఫ్ లాక్ అవుట్ ప్రకటించాలన్న మూసివేయాలన్న ప్రభుత్వ అనుమతి లేకుండా 300 పైగా ఉంటేనే తప్ప ప్రభుత్వం అనుమతి లేదని నిబంధన 90శాతం మంది కార్మికుల బ్రతుకులు చీకటమయంలోకి నెట్టే పరిస్థితి బిజెపి ప్రభుత్వం ఈ కోర్సులో పొందుపరచడం మరో దుర్మార్గమైన చర్య, లేబర్ కోడ్స్ వల్ల కార్మికుల ప్రాణాలకే భద్రత లేకుండా పోవడంతో పాటు పిఎఫ్,ఈఎస్ఐ, బోనస్ కనీస వేతనాలు అమలు లాంటి ప్రాథమిక చట్టాల అమలు అధోగతి అయ్యే పరిస్థితి కార్మికుల హక్కులు కాలరాసే ఏ ప్రభుత్వమైనా తగిన మూల్యం చెల్లించుకుంటున్నాని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలోనాయకులు ఎన్.కృష్ణకుమారి,కే. రత్నకుమారి,వై.మేరీమణి,డి. ప్రభాకర్,బి.సురేష్, డి.శ్రీనివాసరావు,యు. రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

## జాతీయ సాంకేతిక అధ్యాపకుల శిక్షణ మరియు పరిశోధనా సంస్థ తో వివిఐటి అవగాహన ఒప్పందం



పెదకాకాని(జనం రిపోర్టర్ ):జాతీయ సాంకేతిక అధ్యాపకుల శిక్షణ మరియు పరిశోధన సంస్థ (నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ టీచర్స్ ట్రైనింగ్ అండ్ రీసెర్చ్, చెన్నై) మరియు వాసిరెడ్డి వెంకటాద్రి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ మధ్య అధ్యాపకులు, విద్యార్థులలో అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించడం, సాంకేతిక విద్యా, పరిశోధనా మరియు నైపుణ్యాభివృద్ధిపై దృష్టిసారించేలా అవగాహనా ఒప్పందం కుదుర్చుకున్నట్లు కళాశాల ఛైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్ తెలిపారు.ఎన్.ఐ.టి.టి.టి.అర్ చెన్నై నందు ఆ సంస్థ డైరెక్టర్ డా? ఉషా నటేషన్ వివిఐటి డైరెక్టర్ డా? రావెల నవీన్ మధ్య ఈ ఒప్పంద మార్పిడి జరిగిందని తెలిపారు. ఈ ఒప్పందం ద్వారా ఉమ్మడి పరిశోధనా ప్రాజెక్టులు, సాంకేతిక విద్యా నాణ్యత పెంపు, ఫ్యాకల్టీ ఎక్సెంజ్ వంటి అంశాలలో సహకారం అందుతుందని వివరించారు. పాఠ్యాంశ అభివృద్ధి, ప్రశ్నపత్రం సెట్టింగ్, నిరంతర మూల్యాంకన పద్ధతులు, విద్యాఆడిట్, అక్రిడిటేషన్ రంగాలలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. రెండు సంస్థలు కలిసి దేశవ్యాప్తంగా ఉన్న సాంకేతిక అధ్యాపకులకు అభివృద్ధి చెందుతున్న సాంకేతిక అంశాలపై శిక్షణ, వర్క్షాప్, సెమినార్, సదస్సులు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పరిశ్రమల అవసరాలకు తగ్గట్లు విద్యార్థులను సన్నద్ధం చేయడం మరియు పరిశ్రమల సమస్యలకు సమర్థవంతమైన పరిష్కారాలను సూచించడం ఈ ఒప్పందం ముఖ్య ఉద్దేశం అని అన్నారు.

## నులిపురుగుల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత



అమరచింత వనపర్తి జిల్లా ప్రతినిధి (జనం రిపోర్టర్ ):నులిపురుగుల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత అని డాక్టర్ భువనేశ్వర్ నందకిషోర్ అన్నారు. బుధవారం అమరచింత పట్టణంలోని దేశాయి మురళీధర్ రెడ్డి మెమోరియల్ ప్రాథమిక పాఠశాలలో నులిపురుగుల నివారణ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. జాతీయ నులిపురుగుల కార్యక్రమం గురించి అమరచింత అర్బన్ బాలుర ఉన్నత పాఠశాల నందు నిర్వహించిన కార్యక్రమంలో అమరచింత గవర్నమెంట్ స్కూల్ హెడ్మాస్టర్, ప్రైవేట్ స్కూల్ హెడ్ మాస్టర్ సురేష్ కుమార్ సిహెచ్ఓ ఆరోగ్య పర్యవేక్షకుడు ఏ సురేందర్ గౌడ్ , వైద్య సిబ్బంది, పాఠశాల సిబ్బంది కలిసి పిల్లలందరికీ ఆల్బెండజోళ్ళు మాత్రలు వేశారు.ఈ మాత్ర వల్ల పిల్లలలో నులిపురుగులు నశించి అనీమీయ బారిన పడకుండా పిల్లలు ఆరోగ్యంగా ఉండి చలాకిగా ఉంటారని అన్నారు. ఫిబ్రవరి 10వ తేదీ నాడు ఫిబ్రవరి 17 తేది నిర్వహించే మాపపు దే నాడు వేయించుకోవాలని వైద్యాధికారులు సూచించారు.

## కార్మికుల చట్టాలు పటిష్టంగా అమలు చేయాలంటూ కార్మికులు నిరసన




రాజవొమ్మంగి,(జనం రిపోర్టర్ ):ప్రభుత్వం లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, కార్మిక చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సిఐటియు ఆధ్వర్యంలో రాజవొమ్మంగిలో కార్మికులు నిరసన చేపట్టారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపధ్యక్షులు పి రామరాజు.సీఐటీయూ మండల నాయకులు కె వెంకటలక్ష్మి,టి శ్రీను, సీహెచ్ వెంకటలక్ష్మీ,ఎ అమ్మిరాజు,తదితరులు మాట్లాడుతూ.కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.అలాగే కార్మిక చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని,స్కీం వర్కర్ల కనీస వేతనం రూ 26,వేలు అమలు చేయాలని,అంగన్వాడి, ఆశ,మిడ్డే మీల్స్ వర్కర్లు,కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ వర్కర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని,భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు పటిష్టంగా అమలు చేయాలని, క్లైములు చెల్లించాలని డిమాండ్ చేశారు,పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని స్థానిక తాహాశీల్దార్ అల్లు సత్యనారాయణకు అందజేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు ఎస్ వీరబాబు,గిరిజనసంఘం నాయకులు కె జగన్నాధం,అంగన్వాడి, ఆశ,తదితర యూనియన్ నాయకులు చంద్రావతి,రత్నం, చిన్నమ్ములు,మంగ,సత్యవతి,సుందరమ్మ,సూర్యకుమారి,పెద్దసంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

## పొన్నూరులో చెన్నై వ్యవసాయ శాఖ అధికారులు పర్యటన







పొన్నూరు(జనం రిపోర్టర్ ):పొన్నూరు మండలంలోని వెలలూరు, బ్రాహ్మణకోడూరు గ్రామాలలో బుధవారం తమిళనాడు వ్యవసాయ శాఖ అధికారులు పర్యటించారు.మట్టి నమూనాల సేకరణ, రాయితీపై విత్తనాల పంపిణీ,పచ్చిరొట్ట ఎరువుల విత్తనాల పంపిణీ, పంట నమోదు,ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ, ఆర్ ఎం జి మరియు జె ఎల్ జి గ్రూపుల నిర్వహణ, రైతు సేవ కేంద్రం సిబ్బంది ఇచ్చే సలహాలు సూచనలు క్షేత్ర సందర్శన సమయంలో రైతులతో జరిగే చర్చల గురించి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖ కమిషనరేట్ డిడిఏ రైతు సేవ కేంద్రం బి. వెంకటేశ్వర్లు, ఏడిఏ ఎస్ శ్రీనివాసాచార్యులు, పొన్నూరు ఏడిఏ వీ. రామకోటేశ్వరి, తమిళనాడు వ్యవసాయ శాఖ అధికారులు డిడిఏ డిఎస్ బాలసుందరి, ఏ డి ఏ ఆర్ తిరుమలై కుమార్, ఏవోలు ఆర్ రామనీ ,గోకుల కన్నాన్ స్థానిక వ్యవసాయ శాఖ అధికారి దేగల వెంకటరామయ్య రెండు గ్రామాల రైతు సేవ కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులు తమ పంటలను నమోదు చేసుకోవాలి



రేపల్లె (జనం రిపోర్టర్ ):రైతులు రబీ సీజన్లో వేసిన పంటలను వ్యవసాయ శాఖ అధికారుల వద్ద నమోదు చేసుకొని ఈ కేవైసీ చేయించుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి విజయబాబు తెలియజేశారు బుధవారం మండలంలోని గుడ్డికాయలంక గ్రామంలో పొలం పిలుస్తుంది రా కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెగులు కనబడుతుందని వీలైనంత వరకు పల్లాకు తెగులు కనపడిన మొక్కను పీకి కాల్చివేయాలన్నా ఆ కారణంగా ఇతర మొక్కలకు వ్యాపించకుండా ఉంటుందన్నారు ప ల్లాకు తెగులు నివారణకు ఒక లీటర్ నీటిలో 5 %ఎశ్రీ% వేప నూనెను కలిపి పిచికారి చేసుకుంటే పల్లాకుతుకులు నివారించబోతున్నాను లేదా వేప గింజలను నూరి దాని రసం తీసి ఫైరుపై పిచికారి చేస్తే పల్లాహుతకులు నివారణ అవుతుందని రైతులకు సూచించారు ఫైర్ లో తెల్ల దోమ ఉన్నట్లయితే మ్యాన్ కోసం 500 గ్రాములను ఎకరాకు పిచికారి చేయాలని విజయబాబు తెలియజేశారు వ్యవసాయ అధికారుల సూచనలను పాటించి అధిక దిగుబడిని పొంది రైతులు లాభాలు పొందాలని ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది రైతులు పాల్గొన్నారు

## నంబూరు గ్రామం లోపొలం పిలుస్తుంది .....



పెదకాకని(జనం రిపోర్టర్ ):పెదకాకాని మండలం నంబూరు గ్రామపంచాయతీ పరిధిలో జరిగిన పొలం పిలుస్తుంది కార్యక్రమానికి హాజరైన జిల్లా వ్యవసాయ అధికారి శ్రీ నున్నా. వెంకటేశ్వరరావు గారు ఈరోజు నంబూరు గ్రామంలో జరిగిన పొలం పిలుస్తుంది కార్యక్రమానికి జిల్లా వ్యవసాయ అధికారి శ్రీ నున్నా. వెంకటేశ్వర్లు గారు హాజరై రైతులతో కలిసి పెసర పంటను పరిశీలించి బూడిద తెగుళ్లను గుర్తించి తెగులు లక్షణాలు అయినా ముదురు ఆకులపై బూడిద రూపంలో చిన్నచిన్న మచ్చులుగా కనపడి అవి క్రమంగా పెద్దవై ఆకుల పైన కింద భాగాలకు మరియు కొమ్మలు కాయలకు వ్యాప్తిస్తుంది అవి నివారణకు లీటర్ నీటికి ఒక గ్రాము కార్బన్ డయాక్యం లేదా ఒక గ్రాం.. కార్బడాజీమ్ మెదైల్ లేదా దయో ప్లానెట్ మైక్రో బొటానిల్ డి.5 గ్రాములు చొప్పున రెండు వందల లీటర్ల మందు నీటిని ఎకరాకు కలిపి పై మందులలో ఏదో ఒకదానికి 10 లేక15 రోజుల వ్యవధిలో పిచికారి చేసుకొని నివారించుకోవాలని తెలిపారు అలాగే మినుము పెసర పంటలలో పల్లాకు తెగుళ్లను గుర్తించి పల్లాకు వ్యాప్తి చేయు తెల్ల దోమల నివారణకు ఎకరాకు 20 పసుపు రంగు జిగురు అట్టలను ఉంచితే తెల్లదోమ ఉనికి ఉధృతిని అంచనా వేసుకొని ఆర్థిక నష్టపరిమితి స్థాయిని బట్టి 200 గ్రామ్స్ ఎకరాకు లేదా ప్రొఫైల్ పాస్ 300 లీటర్లు ఎకరాకు లేదా దయో మెద్ క్యాసం 40 గ్రామ్స్ ఎకరాకు లేదా డెఫిదోయోట్ 400 మి.లీ ఎకరాకు చొప్పున పై మందులలో ఏదో ఒక దానికి 10 లేక 15 రోజులు వ్యవధిలో పిచికారి చేసుకొని నివారించుకోవాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని శ్రీమతి పి .సంధ్యారాణి వ్యవసాయ విస్తరణ అధికారులు ఆర్. వి. శివాజీ ఎస్వీ శివరావు ఏఏలు హేమంత్ .త్రివేణి .అఖిల రైతులు తదితరులు పాల్గొన్నారు

## స్థల వివాద ఫిర్యాదును విచారించిన ఆర్డీవో, పేరుపాలెంలో స్థల వివాదాన్ని పరిశీలిస్తున్న ఆర్డీవో దాసిరాజు.



మొగల్తూరు(జనం రిపోర్టర్ ):మండలంలోని పేరుపాలెం నార్త్ పంచాయతీలో ఆర్డీవో దాసిరాజు ప్రజాసమస్యల పరిష్కార వేదికలో వచ్చిన ఫిర్యాదును బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గ్రామానికి చెందిన కడలి ఆదిలక్ష్మి తన స్థలం వివాదం లో ఉందని సమస్యను పరిష్కరించాలని ఫిర్యాదు ఇచ్చారు. ఆఫిర్యాదును ఆర్డీవో పరిశీలించారు. ఆయన వెంట తహ సీల్దార్ కె.రాజ్ కిషోర్, ఆర్ ఐ నిరంజన్, సర్వేయర్ ధనరాజ్ తదితరులున్నారు.

## యాసంగి సీజన్ లో
## సర్వే నంబర్ల ప్రకారం పంట వివరాలు నమోదు చేయాలి

అమరచింత వనపర్తి ప్రతినిధి (జనం రిపోర్టర్ ):యాసంగి సీజన్ లో రైతులు వేసే పంటల వివరాలను సర్వే నెంబర్ల ఆధారంగా నమోదు చేయాలని కొత్తకోట డివిజన్ వ్యవసాయ సంచాలకులు శివకుమార్ అన్నారు. బుధవారం ఆయన అమరచింత గ్రామంలోని సర్వేనెంబర్ వారీగా యాసంగి సీజను లో సాగు చేసినటువంటి పంట వివరాలు మండల వ్యవసాయ అధికారి అరవింద్ ను అడిగి తెలుసుకున్నారు. క్షేత్రస్థాయిలో ఆయన తనిఖీలు నిర్వహించారు.అదేవిధంగా సర్వే నెంబర్ వారీగా కచ్చితత్వంతో యాసంగి పంట వివరాలు నమోదు చేయాలని,పంట కొనుగోలు చేసేటపుడు రైతులకు ఎటువంటి ఇబ్బందీ కలగకుండా చూడాలని సూచనలు చేశారు. రైతులందరూ కూడా వారు సాగు చేసిన పంట వివరాలు తప్పనిసరిగా సంబంధిత విస్తరణ అధికారికి తెలియజేసి నమోదు చేయించుకోవల్సిందిగా కోరారు.

## టెన్త్ పరీక్షలపై విద్యాశాఖ అధికారులతో సమీక్ష సమావేశం
## నూటికి నూరు శాతం పాస్ అవ్వాలి పిఓ కట్టా సింహాచలం



రాజవొమ్మంగి,రంపచోడవరం, (జనం రిపోర్టర్ ):ఏజెన్సీలో వచ్చేనెల జరగబోవు పదవ తరగతి విద్యార్థులు నూటికి నూరు శాతం పాస్ అయ్యే విధంగా సంబంధిత ఉపాధ్యాయులకు రెండు రోజులపాటు ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరుగుతుందని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఐటీడీఏ కార్యాలయ సమావేశపుహాల్లో గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ తో, సహాయక గిరిజన సంక్షేమ శాఖ అధికారులతో, అన్ని మండలాలకు సంబంధించిన మండల విద్యాశాఖ అధికారులతో అన్ని గురుకులాలకు సంబంధించిన అధికారులతో ఏజెన్సీలో ఈసంవత్సరం పదవ తరగతి విద్యార్థులు నూటికి నూరు శాతం పాస్ అయ్యే విధంగా ప్రాజెక్ట్ అధికారి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరంలో ఏజెన్సీలోని ప్రభుత్వ పాఠశాలలో, ప్రైవేట్ పాఠశాలలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులు నూటికి నూరు శాతం పాస్ అయ్యే విధంగా ఇకనుండి విద్యార్థులకు ప్రత్యేక క్లాసులు తీసుకోవాలని సంబంధిత అధికారులను ప్రాజెక్ట్ అధికారి ఆదేశించారు. విద్యార్థులు నూటికి నూరు శాతం పాస్ అయ్యే విధంగా ఈనెల 6వ తేదీ గురువారం ఐటీడీఏ సమావేశపు హాలులో సబ్జెక్ట్ ఉపాధ్యాయులకు అదేవిధంగా 7వ తారీకు శుక్రవారం సబ్జెక్ట్ ఇతర ఉపాధ్యాయులకు రెండు రోజులపాటు ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఒక్కొక్క పదో తరగతి విద్యార్థి ఏవిధంగా చదువుతున్నది అదేవిధంగా ఈ సబ్జెక్టులో వెనుకబడి ఉన్నది అటువంటి విద్యార్థిని గుర్తించి వెనుకబడిన సబ్జెక్టులకు ప్రత్యేక క్లాసులు తీసుకునే విధంగా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. గిరిజన విద్యార్థులకు మంచి విద్యను అందించిన ఎడల వారి జీవితాలు రానున్న రోజుల్లో మారుతాయని ఆయన అన్నారు. అన్ని ఆశ్రమ పాఠశాలలో అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వ నిబంధన ప్రకారం మెనూ పక్కకు అమలు చేయాలని అదేవిధంగా నిత్యవసర సరుకులు, పాలు గుడ్లు తదితరవి వెండర్లు ఏవిధంగా సరఫరా చేయుచున్నది ఆరా తీశారు. వచ్చే విద్యా సంవత్సరమునకు విద్యాపై ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసి సమర్పించాలని ఆయన అన్నారు. వచ్చే విద్యా సంవత్సరమునకు విద్యార్థులకు పుస్తకాలు బట్టలు ఏర్పాటుకు నివేదికలు తయారీ సమర్పించాలని ఆయన అన్నారు. ఏజెన్సీలో చదువుతున్న విద్యార్థులకు వచ్చే సంవత్సరం నుండి పక్కాగా ప్రొఫైల్ నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఏమైనా సమస్యలు ఉన్నాయెడల మా దృష్టికి తీసుకురావాలని తెలిపారు ఈ సమావేశంలో గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఎ.విజయశాంతి. ఏజెన్సీ డీఈవో వై మల్లేశ్వరరావు,సహాయక గిరిజన సంక్షేమ శాఖ అధికారులు రామతులసి, కృష్ణమోహన్, కె. సుజాత, మండల విద్యాశాఖ అధికారులు రామకృష్ణ, ముత్యాలరావు, యస్. బాపిరాజు, వై.వెంకన్న, పి.శ్రీనివాసరావు, టి. సూరారెడ్డి, తాతబ్బాయి, బిఎస్ కుమార్ గురుకులం సెల్ అధికారి నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## అనుమతుల్లేని ఇటుక బట్టీలపై అధికారులు చర్యలు చేపట్టాలి



వరంగల్ (జనం రిపోర్టర్ ):నర్సంపేట నియోజకవర్గం లోని ఆరు మండలాల్లో ఇటుక బట్టీల వ్యాపారుల ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని, వీటిపై అధికారులు దృష్టి సారించాలని ప్రజలు కోరుకుంటున్నారు. వ్యవసాయ భూమి పట్టాదారు నాలా కన్వర్షన్ చేసుకోవాలి. పంచాయతీ కార్యాలయ నుంచి అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. చిన్న పరిశ్రమల శాఖ, బట్టీల్లో పనుల కోసం కార్మికుల (లేబర్) లేబర్ ఆఫీసులో అనుమతులు పొందాల్సి ఉంటుంది. రెవెన్యూ, ఫైర్, విద్యుత్, వ్యవసాయ, జీఎస్టీ, సేల్ టాక్స్, ఇన్ కంటాక్స్, మైనింగ్ శాఖల నుంచి మట్టి కోసం అనుమతులు తీసుకోవాలి. అలాగే డ్రైవర్లకు లైసెన్సులు లేకుండా, వాహనాలపై ఓవర్ లోడ్ తో సరఫరా చేయడం ద్వారా ప్రమాదాలకు గురి కావడం జరుగుతుంది.తయారు చేసిన మట్టి ఇటుకలను కాల్చేందుకు బొగ్గు, ఊక, సుబాబుల్ కలప, ఇతర శాఖల అనుమతులు తీసుకోవాల్సిన అవసరం ఉంది. కార్మికులకు నివాసానికి, అందుకు కావల్సిన వసతులు ఉండే విధంగా ఏర్పాట్లు చేయాల్సి ఉంది.నుమతి లేకుండానే కలప తరలింపు..మండలంలో ఇటుక బట్టీల యజమానులు తమ పలుకుబడితో వేప, చింత, సించింత, తుమ్మ కలపను అక్రమ మార్గంలో ఇటుకలను కాల్చేందుకు ఇటుక బట్టీల్లలో వాడుతున్నారు. నోటీసులు జారీ చేస్తము..దీనిపై దుగ్గొండిమండల తహశీల్దార్ ను వివరణ కోరగా ఇటుక బట్టీల వారికి నోటీసులు జారీ చేస్తామని తెలిపారు. అనుమతిలేని వ్యవసాయ భూముల నాలా కన్వర్షన్ చేయకుండా వ్యవసాయ భూమిని రైతుబంధు పొందుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని అన్నారు. అటువంటి వాటిలో ఇటుక బట్టీలు పెట్టి నడపడం చట్ట విరుద్ధమని అన్నారు. దీనిపై భూమి సాగు వివరాల కోసం మండల వ్యవసాయ అధికారి అనుమతి తీసుకోవాలని తెలిపారు. ఇటుక బట్టీలపై వారం రోజుల్లో చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు.

## బొర్నగూడెం పాఠశాలలో అభినందన సభ
## సిఆర్పీ చవలం సతీష్ సేవలు అభినందనీయం



రాజవొమ్మంగి, (జనం రిపోర్టర్ ):అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం బొర్నగూడెం స్కూల్ కాంప్లెక్స్ పరిధిలో విధి నిర్వహణలో అనేక సేవలు అందించిన సీఆర్పీ చవలం సతీష్ సేవలను గుర్తించి గత నెల జనవరి 26వ తేదీ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకుని రంపచోడవరంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో సిఆర్పి రమేష్ కు రంపచోడవరం శాసనసభ సభ్యురాలు మిరియాల శిరీష దేవి,ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం, సబ్ కలెక్టర్ కల్పశ్రీ చేతుల మీదుగా బెస్ట్ క్లస్టర్ రిసోర్స్ పర్సన్( సి ఆర్ పి) ప్రశంస పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బోర్నగూడెం బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాలలో బుధవారం ప్రధానోపాధ్యాయుల ఎస్ రమేష్ బాబు ఆధ్వర్యంలో అభినందన సభ ఏర్పాటు చేసి ఈ సభలో సిఆర్పి రమేష్ కు పూలమాలలు వేసి దుస్సాల్వాలతో ఘనంగా సన్మానం చేసి ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది బొడరాపు కృష్ణ, దుంప వరప్రసాద్,శివ ప్రసాద్, పాండురంగ స్వామి,గంగన్న దొర,సతీష్,విజయబాబు, విశ్వనాథరెడ్డి,పాపారావు, బాలరాజులు,ఎల్ రాంబాబు, ఎం రాంబాబు,రికార్డ్ అసిస్టెంట్ గొర్లె రాఘవ,జూనియర్ అసిస్టెంట్ సుశీల,తదితరులు పాల్గొన్నారు.

# ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లు అయినా మాకు గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు అందించాలి

### ప్రభుత్వం మాకు ఉద్యోగ భద్రత కల్పించాలి
### కల్లెపెల్లి రఘువరన్ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్స్ వర్కర్స్ యూనియన్ వ్యవస్థాపక అధ్యక్షులు



వరంగల్(జనం రిపోర్టర్ ):నల్లబెల్లి మండల పరిషత్ కార్యాలయం లో ఈ పంచాయతి కంప్యూటర్ ఆపరేటర్లు ఎంపీడివో నరసింహ మూర్తి, ఎంపివో పసర గొండ రవిగార్లకు మా ఈ పంచాయతీ ఆపరేటర్ల వేతనాల చెల్లింపుల గురించి వినతి పత్రం ఇవ్వడం జరిగింది గ్రామపంచాయతీకి సంబంధించిన ప్రతి వివరం ఆన్లైన్లో నమోదు మేము నమోదు చేస్తాముఒక్కో కంప్యూటర్ ఆపరేటర్కు 9 నుండి 10 గ్రామపంచాయతీల విధులను క్లస్టర్ వారీగా చూసుకుంటున్నాము పంచాయతీరాజ్ శాఖలో 2015లో ఈ పంచాయతీ వ్యవస్థ ప్రారంభమైన నుండి గ్రామపంచాయతీకి సంబంధించిన జనన, మరణ నమోదులు, టాక్స్ వివరములు, అనుమతులు, వృత్తి, వ్యాపార లైసెన్స్ జారి, అలాగే గ్రామ పంచాయతీకి సంబంధించిన చెక్కులు జారి,ఆన్లైన్ లావాదేవీలు, గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలు, ఈ పంచాయతీ పోర్టల్లో గ్రామపంచాయతీ వివరములు నమోదు మరియు నెలవారీగా రిపోర్టులు క్రోడీకరణ, ఈ గ్రామ స్వరాజ్ పోర్టల్లో గ్రామపంచాయతీ వివరములు నమోదు, ఆన్లైన్ ఆడిట్, నెలవారి మాస నివేదికలు తయారు వంటి సేవలు గ్రామాలలో ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లు నిర్విరామంగా చేస్తున్నాం

**అంతే కాకుండా ఎన్నికల సమయంలో, డేటా ఎంట్రీ చేస్తాము**

ప్రభుత్వానికి సంబంధించిన ప్రతి పనిలో ఉన్నతాధికారుల ఆదేశానుసారం విధులు నిర్వహిస్తున్నప్పటికీ ప్రభుత్వపరంగా వారికి కనీస గుర్తింపు లేకుండా ఉన్నారుప్రజాపాలన డాట ఎంట్రీ మొత్తం చేశాము రీసెంట్ గా టి పోల్ లో వచ్చిన ఓట్లను వార్డుల వారీగా రాత్రి పగలు ఆన్లైన్ నమోదు చేశాము సకాలంలో రిపోర్టు ఇవ్వాలని ఉన్నతాధికారుల ఆదేశానుసారం రాత్రి పగలు అని తేడా లేకుండా కష్టపడుతున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా రాష్ట్రానికి జాతీయస్థాయిలో పంచాయతీ వార్డులు వస్తున్నాయంటే దానికి మూల కారణం మేమే అయినప్పటికీ మాకీ కనీస ఉద్యోగ భద్రత లేకుండా శ్రమకు తగిన వేతనం లేకుండా శ్రమ దోపిడీకి గురవుతున్నాము గతంలో పంచాయతీ కార్యదర్శులు సమ్మెబాట పట్టినప్పటికీ గ్రామపంచాయతీ సేవలకు ఎలాంటి ఆటంకం కలగకుండా ఉన్నతాధికారుల ఆదేశానుసారం విధులు నిర్వహించాముఇప్పటికైనా ప్రభుత్వం మమల్ని గుర్తించి గ్రీన్ ఛానల్ ద్వారా మాకు వేతనాలు అందించాలి అన్నారుమమ్ములను ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు ఈ కార్యక్రమం లో రాష్ట్ర బాద్యులు మార్త నరేష్ సాటిక రజిని కాంత్ రెడ్డి, నాగరాజు అఫ్రోజ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు చేసిన మోసానికి వ్యతిరేకంగా రైతుల పక్షాన రైతు దీక్షచేపట్టిన

### మహేశ్వరం ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డి..!!
### వికారాబాద్మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఆనంద్..!!
### రైతులను వెన్నుపోటు పొడిచిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా ఎక్కడ
### 6 గ్యారంటీలు ఏమాయె అంటున్న నవాబుపేట్ బి ఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దయాకర్ రెడ్డి..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి : నవాబుపేట్ (జనం రిపోర్టర్ ): తెలంగాణ రాష్ట్రంలోని రైతుల వ్యతిరేక కాంగ్రెస్ ప్రభుత్వంపై జంక్ సైరన్ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు వ్యతిరేకంగా రైతుల పక్షాన బుధవారం రైతు దీక్ష కార్యక్రమాన్ని నవాబు పెట్ మండల కేంద్రంలోని



చౌరస్తాలో నిర్వహించారు. ఈ రైతు దీక్ష కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన తెలంగాణ రాష్ట్రమాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, వికారాబాద్ జిల్లా బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షులుమాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్, బి ఆర్ఎస్రాష్ట్ర యూత్ నాయకుడు పట్లోళ్ల కార్తీక్ రెడ్డి, ఆధ్వర్యంలో రైతు దీక్ష కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 14 నెలలు గడుస్తున్న ఎలక్షన్ల ఆధ్వర్యంలో ఇచ్చిన హామీలు 6 గ్యారంటీలు ఏ మాయను రైతుల రుణమాఫీ డిసెంబర్ 9న రెండు లక్షల రుణమాఫీ చేస్తానని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రుణమాఫీ ఎక్కడ అయ్యిందోచూపించాలని మహేశ్వరం ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డి సీఎం రేవంత్ రెడ్డికి సవాల్ చేశారు. ఎలక్షన్ల మూమెంట్లో ఇచ్చిన హామీలు రైతు రుణమాఫీ, రైతు భరోసా, తులం బంగారం, 4000 పింఛన్లు, అనేక పథకాలను ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటలకు కట్టుబడి ఉంటానని ఇచ్చిన హామీలు ఎక్కడ అంటూ వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు.రైతు భరోసా పేరిట గొప్పలు చెప్పిన సీఎం రేవంత్‌రెడ్డి, ఏటా ఎకరానికి రూ.15 వేల చొప్పున ఇస్తామని చెప్పి ఎకరాకు రూ.12 వేలు మాత్రమే ఇస్తామని చెప్పడం ప్రభుత్వం దిగజారుడుతనానికి నిదర్శనం అని ఎమ్మెల్యే సబితా ఇంద్ర రెడ్డి విమర్శించారు. రైతు భరోసా పేరిట కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు చేసిన మోసానికి నిరసనగా బుధవారం నవాబు పేట్ కేంద్రంలోని చౌరస్తా వద్ద సబిత ఇంద్ర రెడ్డి వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ ఆనంద్ వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ . కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 425 రోజుల నుండి కాంగ్రెస్ పార్టీ చేతిలో రైతులు మోసపోతూనే ఉన్నారని విమర్శించారు.ఎన్నికల సమయంలో రైతు భరోసా కింద అన్నదాతలకు పంటల పెట్టుబడి సాయంగా ఏటా ఎకరానికి రూ.15 వేల చొప్పున ఇస్తామని మేనిఫెస్టోలో కాంగ్రెస్ పట్టిందని ఇప్పుడు ఆ రైతుభరోసాను రూ.12 వేలకే పరిమితం చేయడమంటే రైతులను వంచించడమేనని మండిపడ్డారు. రైతులకు, కౌలు రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం యావత్ రైతాంగాన్ని మోసం చేసిందని విమర్శించారు.కాంగ్రెస్ పార్టీ ప్రచారంలో రైతులకు హామీలతో ఆశచూపి వెన్నుపోటు పొడిచిందని మండిపడ్డారు.అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఏడాదిపాటు కాలయాపన చేసిన సీఎం రేవంత్‌రెడ్డి. ఇప్పుడు రైతుభరోసాకు అనేక తేదీలు మార్చుకుంటూ దేవుళ్లపై ఓట్లు వేసుకుంటూ. కొర్రీలు పెడుతున్నారని ధ్వజమెత్తారు. కేసీఆర్ ఇచ్చే ముష్టి పదివేలు ఎందుకు? కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఎకరాకు రూ.15 వేలు ఇస్తాం’ అంటూ ఎన్నికల ప్రచారంలో రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చి ఇప్పుడు రూ.15 వేల హామీని పక్కకునెట్టి, ఆ పదివేలకు మరో రూ,2 వేలు మాత్రమే కలిపి రూ,12వేలు ఇస్తామనడం కాంగ్రెస్ పార్టీ అంటేనే మోసం అని మరోసారి రుజువైందన్నారు. గతంలో మాజీ సీఎం కేసీఆర్ ప్రభుత్వం లో రైతులకు ప్రతి సీజన్‌లో ఎకరాకు రూ.5 వేల చొప్పున ఇచ్చేది. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వం కన్నా రూ.1000 మాత్రమే ఎక్కువగా ఇస్తుండటం గమనార్హం అన్నారు. రైతు భరోసాలో కోతలు పెట్టేందుకు ప్రభుత్వం కుట్రలు చేస్తుందని ఆరోపించారు.రైతుభరోసాకు కోతపెట్టిన రేవంత్‌రెడ్డి ప్రభుత్వం. ప్రతి రైతుకూ గుండెకోతను మిగిల్చిందని విమర్శించారు.ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలన్నింటిని అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు రైతులు పాల్గొన్నారు. వెన్నుపోటు పొడిచిన కాంగ్రెస్ ప్రభుత్వం : మహేశ్వరంఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డి రైతు భరోసా పేరిట గొప్పలు చెప్పిన సీఎం రేవంత్‌రెడ రైతు భరోసా పేరిట గొప్పలు చెప్పిన సీఎం రేవంత్‌రెడ్డి, ఏటా ఎకరానికి రూ.15 వేల చొప్పున ఇస్తామని చెప్పి ఎకరాకు రూ.12 వేలు మాత్రమే ఇస్తామని చెప్పడం ప్రభుత్వం దిగజారుడుతనానికి నిదర్శనం అని ఎమ్మెల్యే సబితా ఇంద్ర రెడ్డి విమర్శించారు. రైతు భరోసా పేరిట కాంగ్రెస్



ప్రభుత్వం రైతులకు చేసిన మోసానికి నిరసనగా బుధవారం నవాబు పేట్ కేంద్రంలోని చౌరస్తా వద్ద బీఆర్ఎస్ పార్టీ అధ్వర్యంలో రైతుల దీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సవిత ఇంద్ర రెడ్డి వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ ఆనంద్ వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ . కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 425 రోజుల నుండి కాంగ్రెస్ పార్టీ చేతిలో రైతులు మోసపోతూనే ఉన్నారని విమర్శించారు.ఎన్నికల సమయంలో రైతు భరోసా కింద అన్నదాతలకు పంటల పెట్టుబడి సాయంగా ఏటా ఎకరానికి రూ.15 వేల చొప్పున ఇస్తామని మేనిఫెస్టోలో కాంగ్రెస్ పట్టిందని ఇప్పుడు ఆ రైతుభరోసాను రూ.12 వేలకే పరిమితం చేయడమంటే రైతులను వంచించడమేనని మండిపడ్డారు. రైతులకు, కౌలు రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం యావత్ రైతాంగాన్ని మోసం చేసిందని విమర్శించారు.కాంగ్రెస్ పార్టీ ప్రచారంలో రైతులకు హామీలతో ఆశచూపి వెన్నుపోటు పొడిచిందని మండిపడ్డారు.అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఏడాదిపాటు కాలయాపన చేసిన సీఎం రేవంత్‌రెడ్డి. ఇప్పుడు రైతుభరోసాకు అనేక తేదీలు మార్చుకుంటూ దేవుళ్లపై ప్రమాణం చేస్తూ రోజులు గడుపుతున్నారు అన్నారు. అందుకే వచ్చే ఎలక్షన్లో సర్పంచులు ఎంపీటీసీలు జడ్పిటిసిలు ఎలక్షన్లో కాంగ్రెస్ వాళ్లు గ్రామాల్లోకి వస్తే తరిమి కొట్టాలని రాష్ట్ర యూత్ నాయకుడు కార్తీక్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అంతమొందించాలంటే వచ్చే ఎలక్షన్లో టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావాలంటే సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు,ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేయకుండా బి ఆర్ఎస్ పార్టీకి ఓట్లు వేసి గెలిపించినట్లయితే మళ్లీ కెసిఆర్ ప్రభుత్వం వస్తుంది ప్రజల సమస్యలు తీరుస్తారని వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు, రైతు దీక్ష కార్యక్రమంలో పాల్గొన్న బీసీ కమిషన్ శుభ పటేల్, రాష్ట్ర చైర్మన్ నాగేందర్ గౌడ్ చేవెళ్ల నియోజకవర్గం ఇన్చార్జి దేశామొల్ల ఆంజనేయులు, బి ఆర్ఎస్ పార్టీ వివిధ మండలాల అధ్యక్షులు తాండూర్, వికారాబాద్, చేవెళ్ల, శంకర్పల్లి, మోహినబాద్, పరిగి,గోవర్ధన్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, శ్రీశైలం రెడ్డి, నవాబుపేట్ మండల టిఆర్ఎస్ పార్టీ గౌరవ అధ్యక్షులు భరత్ రెడ్డి, సలహాదారుడు విజయ్ కుమార్, మండలవర్కింగ్ ప్రెసిడెంట్ గణపురం శాంతి కుమార్, మండలం ప్రధాన కార్యదర్శి, పోలీస్ మహేశ్వర్ రెడ్డి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు కావలి రాజు, ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి సంతోష్ కుమార్, యూత్ అధ్యక్షులు సంతోష్ రెడ్డి,ప్రభాకర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మేకల చంద్రశేఖర్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ అనంతరెడ్డి,

జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

గురువారం - 06- ఫ్రబ్రవరి-2025

## కుక్కునూరు తహసీల్దార్ ఆఫీస్ ని ముట్టడించిన పోలవరం నిర్వాసితులు

## మండలాన్ని యూనిట్ గా తీసుకోవాలని నిర్వాసితుల డిమాండ్

### ఖాళీ చేసే నాటికే పరిహారం కట్ ఆఫ్ డేట్ పొడిగించాలని నిరసన

కుక్కునూరు (జనం రిపోర్టర్ ):కుక్కునూరు మండల తహసీల్దార్ కార్యాలయంలో ఐటీడిఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ కే, రాములు నాయక్ ఆధ్వర్యంలో బుధవారం గ్రామ సభను ఏర్పాటు చేయడం జరిగింది, ఈ యొక్క గ్రామసభకు పెద్ద ఎత్తున నిర్వాసితులు హాజరయ్యారు, ఎన్నో సంవత్సరాల నుండి ఎన్నో దరఖాస్తులు పెడుతున్నా సమస్యలు తీరడం లేదని నిర్వాసితులు గ్రామసభలో వాపోయారు, 2017 సంవత్సరంలో అప్పటి ప్రభుత్వంలో చేసిన ఇంటి విలువలు సమంజసమని,ఆయొక్క పరిహారాన్ని ఇంటి విలువ అప్పటివె అందించాలని కోరడం జరిగింది,నిర్వాసితుల తరపున సిపిఐ, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేయడం జరిగింది, ఈయొక్క కార్యక్రమంలో ఇరు పార్టీల నాయకులు మాట్లాడుతూ మండలం మొత్తాన్ని యూనిట్ గా తీసుకుని పరిహారం చెల్లించాలని డిమాండ్ చేయడం జరిగింది, నిర్వాసితులకు 6:36,6:86 లక్షలు ఇవ్వడం సమంజసం కాదని,2017 లో సర్వే జరిపి అప్పుడు, ఇప్పుడు అదే ప్యాకేజీ ఇస్తే నిర్వాసితులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని నిర్వాసితులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు, పరిహారాన్ని పదిలక్షలకు పెంచాలని, పద్దెనిమిది సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి కట్ ఆఫ్ డేట్ పెంచి పరిహారం అందించాలన్నారు, 45 వ కాంటూరులో గత ప్రభుత్వం కలిపి నిర్వాసితులకు తీవ్ర అన్యాయం చేసిందని కుక్కునూరు నిర్వాసితులు ఆగ్రహం వ్యక్తం చేశారు, గణపవరం నిర్వాసితులు పి. ఓ కి మమ్మల్ని 41.15 కాంటూరులో ఉంటే 45 వ కాంటూరులో కలిపి అన్యాయం చేశారని తిరిగి 41.15 లో కలిపి మాకు పరిహారం అందించాలని పి. ఓ కి వినతి పత్రాన్ని అందించడం జరిగింది, ఈ కార్యక్రమంలో 41.15 కాంటూరు లెవల్లో సమస్యలు ఉన్న వారు మాత్రమే వినతులు పెట్టుకోవాలని పి. ఓ రాములు నాయక్ సూచించడం చూసి నిర్వాసితులు ఆందోళనకు గురయ్యారు, 45వ కాంటూరు పరిధిలోకి మమ్మలిని కలిపారని కొన్ని గ్రామాల నిర్వాసితులు పి. ఓ ముందు నిరసన వ్యక్తం చేశారు, పి. ఓ మాట్లాడుతూ 41.15 కాంటూరు పరిధిలో ఉన్న నిర్వాసితులకు సమస్యలుంటే అర్జీలు పెట్టుకోవాలని సూచించారు, 45 కాంటూరు గురించి ఉన్నతాధికారులు తమకు ఏమి సమాచారం ఇవ్వలేదని, అలా ఇస్తే తాము ఆ సమస్యలు పరిష్కరిస్తామని నిర్వాసితులకు తెలియచేయడం జరిగింది, ఈయొక్క కార్యక్రమంలో పి. ఓ రాములు నాయక్, కుక్కునూరు తహసీల్దార్, ఆర్ ఐ, వి ఆర్ వో లు మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు

## మాజీ సీఎం వైఎస్ జగన్ ను కలిసిన అంబటి.



పొన్నూరు (జనం రిపోర్టర్ ):గుంటూరు జిల్లా తాడేపల్లి వైయస్సార్ పార్టీ కేంద్ర కార్యాలయంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ని బుధవారం పొన్నూరు నియోజకవర్గం సమన్వయకర్తఅంబటి మురళీకృష్ణ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పొన్నూరు నియోజకవర్గంలో వైఎస్ఆర్ పార్టీని బలోపేతం చేయాలని వైయస్ జగన్ సూచించినట్లు పొన్నూరు వైఎస్ఆర్ పార్టీ కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది.

## రాష్ట్రంలో మళ్లీ వచ్చేది బి ఆర్ ఎస్ ప్రభుత్వమే:వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే

### మెతుకు ఆనంద్. మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్ (జనం రిపోర్టర్ ): వికారాబాద్ జిల్లా బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్, నవాబు పేట్ టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అంతన్నల దయాకర్ రెడ్డి, గౌరవ అధ్యక్షులు భరత్ రెడ్డి,మహేశ్వరం ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డి, రాష్ట్ర యువ నేత కార్తీక్ రెడ్డి, తాండూర్ ఇన్చార్జి శ్రీశైలం రెడ్డి,చేవెళ్ల నియోజకవర్గం, ఇన్చార్జి దేశామొల్ల ఆంజనేయులు నవాబ్ పేటలో మండల కేంద్రంలోనినిర్వహించిన రైతు ధర్నాకార్యక్రమంలో మాజీ మంత్రి వర్యులు సబితా



ఇంద్రారెడ్డిమరియు టిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలుగా ప్రజలను మోసం చేసిందన్నారు. అన్ని రకాలుగా మోసపోయిన ప్రజలు ఇప్పుడు ప్రభుత్వం మీద ఆవేశంతో రగిలిపోతున్నారన్నారు. అప్పట్లో కెసిఆర్ కాంగ్రెస్ పార్టీని నమ్మి మోసపోవద్దని ఆ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా సంక్షేమాన్ని పక్కన పెడుతుందని చెప్పిన మాటలను గుర్తు చేశారు. ప్రస్తుతం ఎక్కడ చూసినా రాష్ట్ర ప్రజలు మళ్ళీ కెసిఆర్ నేకోరుకుంటున్నారన్నారు, ఎలక్షన్లు ఎప్పుడు వచ్చినా సరే బి ఆర్ ఎస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందన్నారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర యూత్ నాయకులు కార్తీక్ రెడ్డి, బిసి కమిషన్ నెంబర్ శుభప్రదం పటేల్, రాష్ట్ర చైర్మన్ నాగేందర్ గౌడ్,వికారాబాద్ పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, అనంతరెడ్డి, మేకల చంద్రశేఖర్, నవాబుపేట్ మండలం వర్కింగ్ ప్రెసిడెంట్ గణపురం శాంతి కుమార్, మండలం ప్రధాన కార్యదర్శి పోలీస్ మహేశ్వర్ రెడ్డి, మండల సలహాదారుడు విజయ్ కుమార్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు కావలి రాజు, ప్రధాన కార్యదర్శి సంతోష్ కుమార్, రాజశేఖర్ రెడ్డి, అనిల్, సంతోష్ రెడ్డి, వివిధ మండలాల రైతులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గురుదక్షిణ సంస్థ లో ఘనంగా చిన్నబాల యశ్విక పుట్టినరోజు వేడుకలు సందర్భంగా నిత్యాన్నదానం



వరంగల్ (జనం రిపోర్టర్ ):గురుదక్షిణ స్వచ్ఛంద సేవా సంస్థ దాతల సహాయం తో ప్రతీ రోజు వందల మందికి నిత్యాన్నదానం చేయడం జరుగుతుంది. పల్నాటి చిన్నబాల ఆదర్శ్ కుమార్ కృష్ణలత దంపతులు గత మూడు సం లుగా



సంస్థ కు సహాయం సహాకారం అందచేస్తున్నారు వారి కూతురు యశ్విక పుట్టినరోజు ను పురస్కరించుకొని మహోన్నత అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది నిర్వాహకులు మరియు ఆహారం పొందిన బాధితులు యశ్విక కు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ ఈ కుటుంబానికి కృతజ్ఞతలు తెలియచేయడం జరిగింది ఈ కార్యక్రమం లో రోడ్డు పక్కన ఉండే అనాధలు వృద్ధులు, వికలాంగులు, మతిస్థిమితం లేనివారు, ఒక్కపూట భోజనం కోసం ఎదురు చూసేవారు, రోజువారీ కూలీలు, ప్రయాణికులు, బాటసారులు అనేకమంది కి భోజనం పెడుతున్నాము ఈ సేవలో రోజురోజుకి భోజనం ఎక్కువ మొత్తంలో అవసరం అవుతుంది కావున దాతలు మీ కుటుంబం లో జరిగే కార్యక్రమం ఏదైనా కనీసం 10మంది నుండి 100 మందికి భోజనం పెట్టుటకు మీకు తోచిన సహాయం మీ స్థోమతకు తగినంత మందికి భోజనం పెట్టుటకు వస్తురుపేనా లేదా ఆర్థికంగా సహాయం అందించి ఈ నిత్యాన్నదానం కొనసాగుటకు సహకరించగలరని కోరుకుంటున్నాము. నిర్వాహకులుజిధనలక్ష్మి -శ్రీనివాస్ 7382873955, 9391343822 దాతలు ఈ నెంబర్లను సంప్రదించండి

## అర్హులైన ప్రతి పేదవాడికి ఇండ్లు మంజూరు అయ్యేలా చర్యలు చేపడుతామని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ తెలిపారు..!"




వికారాబాద్ జిల్లా ప్రతినిధి (జనం రిపోర్టర్ ):బుధవారం ఇందిరమ్మ ఇళ్ల మంజూరు విధి విధానాలపై హౌసింగ్ మేనేజింగ్ డైరెక్టర్ పి.వి.గౌతం చీఫ్ ఇంజనీర్ చైతన్య కుమార్ తో కలిసి జిల్లా అదనపు కలెక్టర్ లు, హౌసింగ్, ఎంపిడిఓ, మున్సిపల్ కమిషనర్ లకు పలు సూచనలు సలహాలు చేశారు. హౌసింగ్ మేనేజింగ్ డైరెక్టర్ పి.వి.గౌతం వికారాబాద్ జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో పారదర్శకంగా ఉండాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... ప్రజా పాలనలో భాగంగా 2,57,664 ఇండ్ల కొరకు దరఖాస్తులు వచ్చాయని, 2,46,479 దరాఖాస్తులను పరిశీలనాకై చర్యలు తీసుకోవడం జరిగిందని, సర్వే పనులు పూర్తి దశకు చేరుకున్నాయని తెలిపారు. ఇండ్ల నిర్మాణాలకు మండలానికి ఒక గ్రామం చొప్పున ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. దరఖాస్తుల పరిశీలనలో ఏమైనా తప్పులు దొర్లినట్లయితే తిరిగి పరిశీలిస్తామని అదనపు కలెక్టర్ తెలిపారు. కలెక్టరేట్ నుండి అదనపు కలెక్టర్ సుధీర్, హౌసింగ్ పిడి ఎ.కృష్ణయ్య, డిఇ , ఏఇ లు పాల్గొన్నారు.

## వ్యవసాయ బావిలో పడి బాలుడు మృతి



అమరచింత వనపర్తి జిల్లా ప్రతినిధి (జనం రిపోర్టర్ ):మేకలు కాయడానికి వెళ్లి ఓ బాలుడు వ్యవసాయ బావిలో ప్రమాదవశాత్తు పడి మృతి చెందిన సంఘటన అమరచింత మండలంలోని తుఖ్యానాయక్ తాండ శివారులో బుధవారం చోటుచేసుకుంది. ఎస్సై సురేష్ చెప్పిన వివరాల ప్రకారం మహబూబ్నగర్ జిల్లా చిన్నచింతకుంట మండలం మద్దూర్ గ్రామానికి చెందిన గొల్ల(15) నాగరాజు అమరచింత మండల శివారులో ఉన్న తుక్య నాయక్ తండ లోని గోపాల్ నాయక్ వ్యవసాయ బావి దగ్గర మేకలు కాసుకుంటూ ప్రమాదవశాత్తు బావిలో పడి మృతి చెందినట్లు తెలిపారు. బాలుడు మృతదేహాన్ని ఆత్మకూర్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి శవ పరీక్ష అనంతరం కేసు నమోదు చేసుకొని బంధువులకు అప్పజెప్పినట్టు ఎస్ తెలిపారు.

## నిరుద్యోగులకు గుడ్ న్యూస్..! వికారాబాల్ జిల్లా సఖి కేంద్రంలో ఉద్యోగాలు

### ప్రకటించిన కేంద్రం పీడీ..!!




వికారాబాద్ జిల్లా ప్రతినిధి(జనం రిపోర్టర్ ): వికారాబాద్ జిల్లాలోని నిరుద్యోగులకు మహిళ, శిశు, దివ్యాంగులు, సీనియర్ సిటిజన్ శాఖ సఖీ కేంద్రం ప్రతినిధులు శుభవార్త చెప్పారు. జిల్లాలోని సఖీ కేంద్రంలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసేందుకు నోటీఫికేషన్ జారీ చేసింది. కేంద్రంలో కంప్యూటర్ అపరేటర్, సెక్యూరిటీగార్డ్(షిఫ్ట్ వైస్) ఉద్యోగాలను భర్తీ చేసేందుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రాజెక్ట్ డైరెక్టర్, సఖీ ఓఎస్సీ ప్రకటించారు. కంప్యూటర్ ఆపరేటర్ కోసం బీకాం కంప్యూటర్, ఎంకాం, ఎంబీఏ అర్హతతో పాటు రాష్ట్ర స్థాయి సంస్థల్లో కనీసం 3 సంవత్సరాలు పనిచేసిన అనుభవం కలిగి ఉండాలన్నారు. సెక్యూరిటీ గార్డు కోసం ఇంటర్ అర్హతతో ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల్లో 3 సంవత్సరాలు పనిచేసిన అనుభవం కలిగి ఉండాలన్నారు. అసక్తిగల అభ్యర్థులు ఈనెల 8వ తేదీ లోపు ప్రాజెక్టు డైరెక్టర్, అనంతగిరి కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని, 12న షార్ట్ లిస్ట్ చేసి ఇంటర్వూలు నిర్వహించడం జరుగుతుందన్నారు. పూర్తి వివరాలకు 9652807354కు సంప్రదించాలలని సూచించారు. దరఖాస్తులను ఆన్ లైన్లో కూడా స్వీకరించడం జరుగుతుందని స్పష్టం చేశారు.

## మండలాన్ని యూనిట్ గా తీసుకోవాలని నిర్వాసితుల డిమాండ్

### ఖాళీ చేసే నాటికే పరిహారం కట్ ఆఫ్ డేట్ పొడిగించాలని డిమాండ్



కుక్కునూరు (జనం రిపోర్టర్ ):కుక్కునూరు మండల తహసీల్దార్ కార్యాలయంలో ఐటీడిఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ కే, రాములు నాయక్ ఆధ్వర్యంలో బుధవారం గ్రామ సభను ఏర్పాటు చేయడం జరిగింది, ఈ యొక్క గ్రామసభకు పెద్ద ఎత్తున నిర్వాసితులు హాజరయ్యారు, ఎన్నో సంవత్సరాల నుండి ఎన్నో దరఖాస్తులు పెడుతున్నా సమస్యలు తీరడం లేదని నిర్వాసితులు గ్రామసభలో వాపోయారు, 2017 సంవత్సరంలో అప్పటి ప్రభుత్వంలో చేసిన ఇంటి విలువలు సమంజసమని,ఆయొక్క పరిహారాన్ని ఇంటి విలువ అప్పటివె అందించాలని కోరడం జరిగింది,నిర్వాసితుల తరపున సిపిఐ, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో కార్యక్రమం చేయడం జరిగింది, ఈయొక్క కార్యక్రమంలో ఇరు పార్టీల నాయకులు మాట్లాడుతూ మండలం మొత్తాన్ని యూనిట్ గా తీసుకుని పరిహారం చెల్లించాలని డిమాండ్ చేయడం జరిగింది, నిర్వాసితులకు 6:36,6:86 లక్షలు ఇవ్వడం సమంజసం కాదని,2017 లో సర్వే జరిపి అప్పుడు, ఇప్పుడు అదే ప్యాకేజీ ఇస్తే నిర్వాసితులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని నిర్వాసితులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు, పరిహారాన్ని పదిలక్షలకు పెంచాలని,



పద్దెనిమిది సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి కట్ ఆఫ్ డేట్ పెంచి పరిహారం అందించాలన్నారు, 45 వ కాంటూరులో గత ప్రభుత్వం కలిపి నిర్వాసితులకు తీవ్ర అన్యాయం చేసిందని కుక్కునూరు నిర్వాసితులు ఆగ్రహం వ్యక్తం చేశారు, గణపవరం నిర్వాసితులు పి. ఓ కి మమ్మల్ని 41.15 కాంటూరులో ఉంటే 45 వ కాంటూరులో కలిపి అన్యాయం చేశారని తిరిగి 41.15 లో కలిపి మాకు పరిహారం అందించాలని పి. ఓ కి వినతి పత్రాన్ని అందించడం జరిగింది, ఈ కార్యక్రమంలో 41.15 కాంటూరు లెవల్లో సమస్యలు ఉన్న వారు మాత్రమే వినతులు పెట్టుకోవాలని పి. ఓ రాములు నాయక్ సూచించడం చూసి నిర్వాసితులు ఆందోళనకు గురయ్యారు, 45వ కాంటూరు పరిధిలోకి మమ్మలిని కలిపారని కొన్ని గ్రామాల నిర్వాసితులు పి. ఓ కి వినతి పత్రం అందచేశారు , పి. ఓ మాట్లాడుతూ 41.15 కాంటూరు పరిధిలో ఉన్న నిర్వాసితులకు సమస్యలుంటే అర్జీలు పెట్టుకోవాలని సూచించారు, 45 కాంటూరు గురించి ఉన్నతాధికారులు తమకు ఏమి సమాచారం ఇవ్వలేదని, అలా ఇస్తే తాము ఆ సమస్యలు పరిష్కరిస్తామని నిర్వాసితులకు తెలియచేయడం జరిగింది, ఈయొక్క కార్యక్రమంలో పి. ఓ రాములు నాయక్, కుక్కునూరు తహసీల్దార్, ఆర్ ఐ, వి ఆర్ వో లు మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు

## అర్హులైన ప్రతి పేదవాడికి ఇండ్లు మంజూరు అయ్యేలా చర్యలు చేపడుతామని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ తెలిపారు..!!




వికారాబాద్ జిల్లా ప్రతినిధి (జనం రిపోర్టర్ ): బుధవారం ఇందిరమ్మ ఇళ్ల మంజూరు విధి విధానాలపై హౌసింగ్ మేనేజింగ్ డైరెక్టర్ పి.వి.గౌతం చీఫ్ ఇంజనీర్ చైతన్య కుమార్ తో కలిసి జిల్లా అదనపు కలెక్టర్ లు, హౌసింగ్, ఎంపిడిఓ, మున్సిపల్ కమిషనర్ లకు పలు సూచనలు సలహాలు చేశారు. హౌసింగ్ మేనేజింగ్ డైరెక్టర్ పి.వి.గౌతం వికారాబాద్ జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో పారదర్శకంగా




ఉండాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... ప్రజా పాలనలో భాగంగా 2,57,664 ఇండ్ల కొరకు దరఖాస్తులు వచ్చాయని, 2,46,479 దరాఖాస్తులను పరిశీలనాకై చర్యలు తీసుకోవడం జరిగిందని, సర్వే పనులు పూర్తి దశకు చేరుకున్నాయని తెలిపారు. ఇండ్ల నిర్మాణాలకు మండలానికి ఒక గ్రామం చొప్పున ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. దరఖాస్తుల పరిశీలనలో ఏమైనా తప్పులు దొర్లినట్లయితే తిరిగి పరిశీలిస్తామని అదనపు కలెక్టర్ తెలిపారు. కలెక్టరేట్ నుండి అదనపు కలెక్టర్ సుధీర్, హౌసింగ్ పిడి ఎ.కృష్ణయ్య, డిఇ , ఏఇ లు పాల్గొన్నారు.

## బడుగు బలహీనవర్గాలకు న్యాయం చేసే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ : పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు అర్ధ. సుధాకర్ రెడ్డి




వికారాబాద్ జిల్లా ప్రతినిధి (జనం రిపోర్టర్ ): తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుబొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు ఈరోజు వికారాబాద్ పట్టణ కేంద్రంలో వికారాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఆర్ద సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో నిన్న అసెంబ్లీలో ప్రవేశపెట్టినటువంటి సమగ్ర కుల గణన సర్వే బిల్లు మరియు ఎస్సీ వర్గీకరణ బిల్లు అసెంబ్లీ ఏకగ్రీవ ఆమోదంపై హర్షం వ్యక్తం చేస్తూ తెలంగాణ



ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి కి మరియు తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కి కృతజ్ఞతలు తెలియజేస్తూ వారి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించిన వికారాబాద్ పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ సందర్భంగా పట్టణానికి చెందిన బీసీ సెల్ నాయకులు మరియు ఎస్సీ సెల్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## వర్గీకరణ తో సహా ఇచ్చిన ప్రతి హామిని నేరేవేర్చిన ఏకైక పార్టీ కాంగ్రెస్ మాత్రమే

### చేవెళ్ల కాంగ్రెస్ ఇన్చార్జి భీం భరత్..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి చేవెళ్ల (జనం రిపోర్టర్ ):రంగా రెడ్డి జిల్లా అధ్యక్షులు టి యు ఎఫ్ ఐ డి సి కార్పొరేషన్ చైర్మన్ చల్ల నరసింహ రెడ్డి మరియు ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ఈ దేశం లోనే ఎన్ని కైన సంవత్సరం లోపు ఇచ్చిన ప్రతి హామీని వర్గీకరణతో సహా నెరవేర్చిన ఏకైక ప్రభుత్వం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ని తెలంగాణ కాంగ్రెస్ పార్టీ మాత్రమే అని చేవెళ్ల అసెంబ్లీ కాంగ్రెస్ ఇన్చార్జి భీమ్ భరత్ తెలిపారు. బుధవారం నాడు బీసీ లకు స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్, దళిత వర్గీకరణ అమలు నిర్ణయాలను ప్రభుత్వం తీసుకున్న నేపథ్యంలో ఏర్పాటు చేసి భారీ ర్యాలి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం కార్యక్రమ అనంతరం ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ఇచ్చిన మాటను



నెరవేర్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్కకి మరియు మంత్రి మండలి కి తెలంగాణ ప్రజల తరుపున ముఖ్యంగా చేవెళ్ల నియోజక వర్గ ప్రజల తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇందుకు సంపూర్ణంగా సహకరించి ప్రోత్సహించిన జాతీయ నాయకత్వానికి ముఖ్యంగా మాజీ ఏఐసీసీ అధ్యక్షులు తమ ప్రియతమ నాయకులు రాహుల్ గాంధీలి గారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం లో వీరితో పాటుగా



పాల్గొన్న రాష్ట్ర అధికార ప్రతినిధి గౌరి సతీష్ , సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్ రెడ్డి , మొయినాబాద్ మండల అధ్యక్షులు మాణయ్యా , మాజీ జడ్ పి టీ సి లు ,ప్రజా ప్రతినిధులు సీనియర్ నాయకులు అన్ని సంఘాల నాయకులు కార్యకర్తలు , మాజీ సర్పంచ్లు , మాజీ ఎం పి టి సి లు , యూత్ కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు......

## కుంభమేళాలో ఆకర్షించిన ప్రధాని మోదీ వస్త్రధారణ



పయాగ్‌రాజ్:ప్రధాని మోదీ తాను ధరించే దుస్తుల ప్రత్యేకత గురించి వేరే చెప్పనవసరం లేదు. దుస్తుల విషయంలో ఆయన ఎప్పటికప్పుడు ఫ్యాషన్ ట్రెండ్‌ను అనుసరిస్తూ అందరి దృష్టిని ఆకర్షిస్తుంటారు. సంప్రదాయ దుస్తులు ధరించే సందర్భం ఏదైనా ఉంటే ఖచ్చితంగా సంప్రదాయానికి తగట్టు వ్యవహరిస్తూనే ఫ్యాషన్‌ను ఫాలో అవుతుంటారు. బుధవారం(ఫిబ్రవరి5) ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహాకుంభమేళాకు ప్రధాని హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రధాని ఏకంగా మూడు రకాల దుస్తులు ధరించారు. అరాలీ ఘాట్ నుంచి త్రివేణి సంగమానికి బోట్‌లో వెళుతున్న సమయంలో సంప్రదాయ కుర్తా,పైజామా పైన నెహ్రూ జాకెట్ ధరించారు. ఇక త్రివేణి సంగమంలో పవిత్ర స్నానమాచరించే సమయంలో మాత్రం ప్రధాని సంప్రదాయానికి భిన్నంగా అథ్లీజర్ దుస్తులను ధరించారు. మెడలో నీలిరంగు స్కార్ఫ్ వేసుకుని మణికట్టుకు రుద్రాక్ష మాల చుట్టుకున్నారు. స్నానం పూర్తయి హారతి ఇచ్చే సమయంలో కుర్తా,చుడీదార్ పైజామా వేసుకున్నప్పటికీ కుర్తాపై పఫ్ఫర్ జాకెట్ ధరించారు.తలపై రంగురంగుల పహారీ టోపీ ధరించారు. ప్రధాని కుంభమేళా పర్యటన సమయంలో ధరించిన దుస్తుల విషయంలో సోషల్‌మీడియాలో చర్చ జరుగుతోంది.

## రాజ్యసభలో నోరుపారేసుకున్న ఖర్గే.. బీజేపీ ఎంపీ సీరియస్!



ఢిల్లీ: పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు కొనసాగుతున్నాయి. పార్లమెంట్ సమావేశాల సందర్భంగా కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆగ్రహంతో కంట్రోల్ తప్పారు. ఖర్గే ఆవేశంలో బీజేపీ ఎంపీపై విరుచుకుపడ్డారు. నేను మీ తండ్రి సహచరుడిని.. మీరు నాకు చెప్పేదేంటి.. నోరు మూసుకుని కూర్చోండి అంటూ కౌంటరిచ్చారు. దీంతో, ఆయన వ్యాఖ్యలు రాజకీయంగా సంచలనంగా మారాయి. పార్లమెంట్ సమావేశాల నేపథ్యంలో నేడు రాష్ట్రపతి ప్రసంగానికి రాజ్యసభలో ధన్యవాద తీర్మానంపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రసంగిస్తున్న సమయంలో మాజీ ప్రధాన మంత్రి చంద్రశేఖర్ కుమారుడు నీరజ్ శేఖర్ అడ్డుకున్నారు. ఈ క్రమంలో ఆవేశానికి లోనై, సహనం కోల్పోయిన ఖర్గే.. ఆయనపై విరుచుకుపడ్డారు. అనంతరం, ఖర్గే మాట్లాడుతూ..'నేను మీ తండ్రి సహచరుడిని. నువ్వు ఏం మాట్లాడుతున్నావ్?. నేను నిన్ను చిన్నప్పటి నుంచీ చూస్తున్నాను. నోరు మూసుకుని కూర్చో' అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఖర్గే వ్యాఖ్యల కారణంగా రాజ్యసభలో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో, రాజ్యసభ చైర్మన్ జగదీప్ ధన్కర్ కల్పించుకున్నారు. ఇరు వర్గాలను ప్రశాంతంగా ఉండాలని కోరారు. మాజీ ప్రధానమంత్రి గురించి తన ప్రస్తావనను ఉపసంహరించుకోవాలని ఖర్గేకు సూచించారు. అలాగే, చంద్రశేఖర్ ఎంతో ప్రజాదరణ కలిగిన నేత అని చెప్పుకొచ్చారు. ఇదిలా ఉండగా.. సమాజ్‌వాదీ పార్టీకి చెందిన మాజీ ఎంపీ నీరజ్ శేఖర్ 2019లో బీజేపీలో చేరారు. ఆయన తండ్రి చంద్ర శేఖర్ దేశ రాజకీయ చరిత్రలో ముఖ్యమైన సోషలిస్ట్ నాయకులలో ఒకరిగా పరిగణించబడతారు. చంద్ర శేఖర్.. అక్టోబర్ 1990 నుండి జూన్ 1991 వరకు ఆరు నెలలు ప్రధానమంత్రిగా పనిచేశారు.

## విజయవాడ నేతలతో వైఎస్ జగన్ సమావేశం




గుంటూరు, : విజయవాడ వైఎస్సార్‌సీపీ నేతలు, కార్పొరేటర్లతో పార్టీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి భేటీ అయ్యారు. బుధవారం ఉదయం తాడేపల్లిలోని క్యాంప్ కార్యాలయంలో వాళ్లతో ఆయన తాజా రాజకీయ పరిణామాలను చర్చిస్తున్నారు. తాజాగా స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి ఎలాంటి కుట్రలకు దారి తీసిందో తెలిసిందే. ఈ నేపథ్యంలో కార్పొరేటర్లలో ఆందోళన నెలకొనగా, వారికి భరోసా ఇచ్చేందుకు ఈ సమావేశం ఏర్పాటు చేశారాయన. ఒకవేళ అలాంటి పరిస్థితి ఎదురైతే.. వ్యూహాత్మకంగా ఎలా వ్యవహరించాలో ఆయన దిశానిర్దేశం చేస్తున్నట్లు సమాచారం. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్లతో పాటు మేయర్ భాగ్యలక్ష్మి, వెల్లంపల్లి శ్రీనివాస్, మల్లాది విష్ణు, దేవినేని అవినాష్, పోతిన మహేష్ తదితరులు హాజరయ్యారు. ని

## కలవరపెడుతోన్న ఎయిమ్స్ ఫ్యాకల్టీ కొరత : జైరాం రమేశ్



న్యూఢిల్లీ : దేశవ్యాప్తంగా ఉన్న ఎయిమ్స్ ఆసుపత్రుల్లో ఉన్న ఫ్యాకల్టీ కొరత కలవరపెడుతోందని కాంగ్రెస్ ఎంపి జైరాం రమేశ్ ఆందోళన వ్యక్తం చేశారు. తాజాగా జరుగుతున్న పార్లమెంటు సమావేశాల్లో ఆయన ఇదే అంశాన్ని ఎత్తి చూపారు. రాజ్యసభలో ఎయిమ్స్ ఖాళీలపై తాను అడిగిన ప్రశ్నకు సమాధానంగా దేశవ్యాప్తంగా ఏడు ఎయిమ్స్ సంస్థలకు సంబంధించిన ఖాళీల భర్తీ వివరాలను మంగళవారం కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వశాఖ ఇచ్చిన గణాంకాలు కలవరపెడుతున్నాయని బుధవారం ఎక్స్ పోస్టులో జైరాం రమేశ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఎయిమ్స్ న్యూఢిల్లీ, భోపాల్, భువనేశ్వర్, జోద్‌పూర్, రారుపూర్, పాట్నా, రిషికేశ్‌లలో ఫ్యాకల్టీ రేటు 24 శాతం నుండి 39 శాతం వరకు ఉన్నాయని రమేష్ చెప్పారు. రాజ్‌కోట్ ఎయిమ్స్‌లో 59.5 శాతం, బిలాస్‌పూర్‌లో 54 శాతం మేర ఖాళీల భర్తీ ఉంది. ప్రతిష్టాత్మక ఢిల్లీ ఎయిమ్స్‌లో కూడా ఖాళీలు ఉండడం ఆశ్చర్యానికి గురిచేస్తుందని ఆయన అన్నారు. ఎయిమ్స్‌లో ఉన్న ఖాళీలు రిక్రూట్‌మెంట్‌కు సంబంధించినదే కాదు అధ్యాపకుల నాణ్యతను కూడా ఎత్తిచూపుతుందని ఆయన విమర్శించారు. కాగా, ఎయిమ్స్‌లో భర్తీ చేయాల్సిన ఖాళీలపై జైరాం రమేశ్ చేసిన వ్యాఖ్యలపై కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వశాఖ స్పందించింది. ఎయిమ్స్ సంస్థల్లోని ఖాళీలను భర్తీ చేయడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని ఆరోగ్య, సంక్షేమ మంత్రిత్వశాఖ వెల్లడించింది.

# తాపం తీర్చే అమృతభాండం

### సమీపిస్తున్నవేసవి
### కొబ్బరి బొండాల అమ్మకాలపై రైతులు, వ్యాపారుల భారీ ఆశలు
### ప్రస్తుతం రైతు ధర రూ.12
### కొబ్బరికాయ ధర రూ.15



అమలాపురం: మండు వేసవిలో దాహం తీర్చాలన్నా, వేడెక్కిన శరీరాన్ని చల్లబరచాలన్నా, అనారోగ్యం బారిన పడితే త్వరగా కోలుకోవాలన్నా వెంటనే గుర్తుకు వచ్చేది కొబ్బరి బొండాం. కొనుగోలుచేసేవారికే కాదు.. ఉత్పత్తి చేసే రైతులకు కూడా ఇది అమృత బాండమే. మార్కెట్ ఒడిదొడుకులతో సంబంధం లేకుండా ధరలు నిలకడగా ఉండటం, కాయ సేకరణ భారం లేకపోవడంతో కొబ్బరి రైతులు ఇదే తమకు మేలని భావిస్తుంటారు. వేసవి సమీపిస్తుండటంతో బొండాల ధరలపైన, ఎగుమతులపైన రైతులు భారీగా ఆశలు పెట్టుకుంటున్నారు. కొబ్బరి నీళ్లలో పోషకాలు, ఎలక్ట్రోలైట్‌లు అధికంగా ఉంటాయి. ఒక కొబ్బరి బొండాం ఒక సెలైన్‌తో సమానం. బొండాంలో దాదాపు 300 మిల్లీ గ్రాముల సోడియం ఉంటుంది. శరీరానికి రోజుకు సరిపడా సోడియంను ఇది అందిస్తుంది. దీనిలో పొటాషియం, కాల్షియం, పాస్పరస్ కూడా సమృద్ధిగా ఉంటాయి. ఇది తక్షణం శక్తిని ఇస్తుంది. ఇటీవలి కాలంలో బొండాం తాగేవారి సంఖ్య పెరిగింది. దీంతో ఉమ్మడి గోదావరి జిల్లాల నుంచి కొబ్బరి బొండాల ఎగుమతులు పెరిగాయి. మన రాష్ట్రంతో పాటు పొరుగునే ఉన్న తెలంగాణలోని ప్రధాన పట్టణాలకు ఇక్కడి నుంచి కొబ్బరి బొండాలు ఎక్కువగా ఎగుమతి అవుతున్నాయి. కొబ్బరి బొండాలకు ఒకప్పుడు వేసవి మాత్రమే సీజన్‌గా ఉండేది. ఇప్పుడు ఏడాది పొడవునా ఎగుమతులు జరుగుతున్నాయి. ఏలూరు జిల్లాలో దెందులూరు, చింతలపూడి, జంగారెడ్డి గూడెం, తూర్పు గోదావరి జిల్లా పరిధిలో చాగల్లు, కొవ్వూరు, పశ్చిమ గోదావరి జిల్లాలో తణుకు, తాడేపల్లిగూడెం, డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో ఆత్రేయపురం, రావులపాలెం, కొత్తపేట, కాకినాడ జిల్లాలో ఏలేశ్వరం, తుని పరిసర ప్రాంతాల నుంచి బొండాల ఎగుమతి ఎక్కువగా జరుగుతుంది. ప్రస్తుతం రోజుకు 50 లారీలకు పైగా ఎగుమతి అవుతుండగా, వేసవి సీజన్‌లో రోజుకు 100 లారీల వరకు కొబ్బరి బొండాల ఎగుమతి జరుగుతుంది. ప్రస్తుతం రైతుల వద్ద ఒక్కో కొబ్బరి బొండాం ధర రూ. 12 పలుకుతోంది. కొబ్బరి కాయ ధర రూ. 14 నుంచి రూ. 15 పలుకుతోంది. దీని వల్ల బొండాం అమ్మకాలకన్నా రైతులు కాయపై దృష్టి పెట్టారు. సాధారణంగా కొబ్బరి కాయ కన్నా బొండాం ధర రూ.4 నుంచి రూ. 5 ఎక్కువ ఉంటుంది. మార్చి నుంచి కొబ్బరి బొండాలకు వేసవి సీజన్ మొదలవుతుంది. కొబ్బరి కాయకు ఇప్పుడున్న ధర మరికొద్దిరోజులు ఉంటే బొండాం ధర రూ.18 నుంచి రూ.20 వరకు చేరుతుంది. కాని దిగుబడి అధికంగా ఉండటం వల్ల బొండానికి ధర తగ్గే అవకాశం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు. కాయతో పోల్చుకుంటే బొండాం అమ్మకాలే రైతులకు లాభసాటిగా ఉంటాయి. బొండాం ఆరు నుంచి ఎనిమిది నెలలకు తయారవుతుంది. అదే కొబ్బరికాయ పక్వానికి రావడానికి సుమారు 12 నెలలు పడుతుంది. కాయతో పోల్చితే బొండాల వల్ల రైతులు త్వరితగతిన ఉత్పత్తి అందుకుంటారు. కొబ్బరి కాయ రైతులే సేకరించాలి. దింపు, పోగువేత, రాశులు పోయడం ఇలా కాయకు రెండు రూపాయల వరకు ఖర్చవుతుంది. అదే బొండాలను వ్యాపారులే సొంత ఖర్చులు పెట్టుకుని దింపించుకుంటారు. దీంతో రైతులకు సేకరణ ఖర్చు తగ్గుతుంది.

# ఆసక్తి రేపుతున్న అగ్నిపరీక్ష



దేశ రాజధాని ప్రాంతం ఎన్నికల సమరానికి సిద్ధమైంది. నేడు జరగనున్న ఢిల్లీ రాష్ట్ర శాసనసభ ఎన్నికల ఉత్కంఠ ఇంత చలిలోనూ వేడి పుట్టిస్తోంది. ఆప్, బీజేపీ, కాంగ్రెస్‌ల మధ్య త్రిముఖ పోటీలో 70 స్థానాల్లోని 699 మంది అభ్యర్థుల భవితవ్యాన్ని 1.56 కోట్ల మంది ఓటర్లు తేల్చనున్న ఎలక్ట్రానిక్ ఓటింగ్ సమరమిది. సోమవారం సాయంత్రం గడువు ముగిసేవరకు హోరాహోరీగా సాగిన ప్రచారంలో పార్టీల పరస్పర నిందారోపణలు పతాక స్థాయికి చేరాయి. ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్, ప్రస్తుత ముఖ్యమంత్రి ఆతిశి తమ పాలన నమూనాను ఆదర్శంగా చూపితే, ఆ పాలనంతా అవినీతిమయమంటూ, అగ్రేసర కమలనాథులు మోదీ, అమిత్ షా, జేపీ నడ్డాలు శాంతి భద్రతల సమస్యను సైతం లేవనెత్తారు. గత రెండు ఢిల్లీ ఎన్నికల్లో కనీసం ఖాతా అయినా తెరవలేకపోయిన కాంగ్రెస్ పక్షాన రాహుల్, ప్రియాంకలు మిగతా రెండు పార్టీలపై విమర్శలు గుప్పించారు. అధికారిక నివాసాలకు ఆప్ ప్రజాధన దుర్వినియోగం, యమునా నది నీటి నాణ్యత, ఓటర్ల జాబితాలో అవకతవకల ఆరోపణలు పతాకశీర్షికలకు ఎక్కితే, ప్రతి పార్టీ తమ ఎన్నికల మ్యానిఫెస్టోలో వాగ్దానం చేసిన ఉచిత కానుకలు ప్రజాకర్షణకు పోటీలు పడ్డాయి. నేటి ఓటింగ్, శనివారం నాటి కౌంటింగ్‌లతో కానీ రానున్న రోజులకు కానున్న ఢిల్లీ సుల్తాన్ ఎవరో తేలనుంది. ఏకోన్ముఖంగా సాగిన గడచిన 2015, 2020 నాటి ఎన్నికలకు భిన్నంగా ఈసారి ఉత్కంఠభరిత పోరాటం సాగనుంది. ముచ్చటగా మూడోసారి ఆప్ విజయం నల్లేరుపై బండి నడక కాదని కేజ్రీవాల్‌కూ తెలుసు. అయితే, ప్రస్తుతం ఎక్సైజ్ పాలసీతో అనుచిత లబ్ధి కేసులో బెయిల్‌పై ఉన్న కేజ్రీ వాల్ ఇప్పటికీ కాషాయ పార్టీకి బలమైన ప్రత్యర్థే. చిత్రమేమిటంటే... ఓటర్లను కుదిపేస్తాయనుకున్న అనేక అంశాలు క్షేత్రస్థాయిలో ఏమంత ప్రభావం చూపడం లేదట. కేజ్రీవాల్, మనీశ్ సిసోడియా సహా పలువురు 'ఆప్' అగ్ర నేతల్ని జైలుకు పంపిన ఎక్సైజ్ కుంభకోణం కానీ, ప్రజాధన దుర్వినియోగంతో కేజ్రీవాల్ ఆర్భాటంగా 'శీష్ మహల్' కట్టుకున్నారన్న ఆరోపణలు కానీ ఓటరుల్ని పెద్దగా ఆకర్షించడం లేదని వార్త. కూటి కోసం, కూలీ కోసం దేశ రాజధానికి వచ్చి కష్టాలు పడుతున్న బడుగు వర్గాలు కాస్తంత ఊపిరి పీల్చుకొనేందుకు ఎంతో కొంత చేయడంలో ఆప్ సఫలమైంది. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, ఉచిత మంచినీరు, ఉచిత ఆస్పత్రి %-% వైద్యం లాంటి ప్రభుత్వ సౌకర్యాలు అన్నీ అందరికీ సక్రమంగా అందకున్నా, ఎంతో కొంత లబ్ధి చేకూరడంతో ఆ వర్గాల్లో పార్టీ కొంత బలంగా ఉందని ఓ విశ్లేషణ. అదే సమయంలో 'ఇండియా' కూటమిలోని ఆప్, కాంగ్రెస్‌లు ఢిల్లీలో పరస్పరం అస్త్రాలు సంధించుకోవడం చిత్రమైన స్థితి. 2024 హరియాణా ఎన్నికల్లో తమ మధ్య పోరు చివరకు బీజేపీకి లాభించిన చేదు నిజం నుంచి ఈ భాగస్వామ్య పక్షాలు పాఠం నేర్చుకున్నట్టు లేదు. గతంలో ఏకధాటిగా 15 ఏళ్ళు ఢిల్లీని ఏలిన కాంగ్రెస్ పరిస్థితి దయనీయంగా ఉంది. పోగొట్టుకున్న ఇమేజ్‌ను కూడగట్టుకొనేందుకు హస్తం పార్టీ తంటాలు పడుతోంది కానీ, పరిస్థితి 'అప్ప ఆరాటమే కానీ... బావ బతికే మార్గం లేదు' అన్నట్టుంది. గమ్మత్తేమిటంటే, దశాబ్దిన్నర క్రితం కాంగ్రెస్‌పై కోపంతో మార్పు కోరిన మధ్యతరగతి జనాభా సైతం ప్రస్తుతం ఆప్ ఉచిత హామీలు, అంతంత మాత్రపు అభివృద్ధితో కినిసినప్పటికీ మళ్ళీ మార్పు కావాలనీ, మళ్ళీ కాంగ్రెస్ రావాలనీ కోరుకోవట్లేదు. వెరసి, పోటీ అంతా బలమైన ఆప్‌కీ, బీజేపీకీ మధ్యనే! హరియాణాలోని బీజేపీ సర్కార్ ఢిల్లీకి వచ్చే యమునా జలాల్ని విషతుల్యం చేస్తోందన్న కేజ్రీవాల్ బాధ్యతారహిత ఆరోపణ ఎన్నికల సంఘం (ఈసీ) తాఖీదుకు దారి తీసినా, వివరణతో ఆయన దాన్ని అధిగమించారు. బీజేపీని ఆత్మరక్షణ ధోరణిలో పడేసి, ఆరోపణలకు జవాబివ్వడంలోనే ఆ పార్టీకి పుణ్యకాలం గడిచిపోయేలా చేశారు. స్థానిక ఢిల్లీ పీఠంపై ఆప్ 11 ఏళ్ళు గడపడంతో ప్రజల్లో ప్రభుత్వ వ్యతిరేకత సహజం. అదే సమయంలో కేంద్రంలో ముచ్చటగా మూడోసారి అధికారం చేపట్టినప్పటికీ, 27 ఏళ్ళుగా ఢిల్లీ అసెంబ్లీపై జెండా ఎగరేయలేకపోయిన బీజేపీ ఈసారి చరిత్ర తిరగరాయాలని బలంగా సంకల్పించింది. దిగువ శ్రేణి జనం ఆప్‌కు అండగా నిలబడితే, ఆదాయపు నిచ్చెనలో పైకి పోయినకొద్దీ అవకాశాలను అందుకుంటున్న ప్రజానీకం మాత్రం మోదీ మార్కు బీజేపీ అభివృద్ధి మాటల వైపు మొగ్గుతున్నారు. ఈ సంకుల సమరంలో బీజేపీ సైతం ఓటర్ల కోసం ఉచితాల బాట తొక్కక తప్పలేదు. పనిలోపనిగా ఇంతకాలంగా భారం మోస్తున్న మధ్య తరగతి వర్గానికి తాజా కేంద్ర బడ్జెట్‌లో ఆదాయపు పన్ను నుంచి భారీ ఊరట అందించింది. ఢిల్లీ ఎన్నికల నేపథ్యంలో కేంద్ర బడ్జెట్‌లో ఢిల్లీకి ప్రత్యేకించే ఏదీ చేయరాదంటూ నెల క్రితం కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ (సీఈసీ) హూంకరించినా, జరిగింది వేరు. పన్ను మినహాయింపు 'ఢిల్లీకి మోదీ సర్కార్ కానుక' అంటూ పత్రికల్లో మొదటి పేజీలో బీజేపీ భారీ ప్రకటనలు గుప్పించినా ఈసీ కిమ్మనలేదు. గత పదేళ్ళలో అధికారాలతో బలోపేతుడైన ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ కానీ, ఓటర్ల జాబితాల్లో గోల్‌మాల్ ఆరోపణలు సహా అనేక అంశాల్లో ఇప్పుడు ఈసీ కానీ నిష్పక్షపాతంగా ఉన్నట్టు నమ్మించలేకపోయారు. ఈ నెలలోనే రిటైర్ కానున్న సీఈసీపై ఆప్ ఆరోపణల నేపథ్యంలో ఈసీ వివరణనిచ్చుకోవాల్సి వచ్చిన దుఃస్థితి. ఆరోపణలు, అనుమా నాల నేపథ్యంలో 'ఢిల్లీలో కేజ్రీవాల్... కేంద్రంలో మోదీ' అన్న మాట మారిపోయే అవకాశమూ లేక పోలేదు. అందువల్లే, ఈసారి ఢిల్లీ ఎన్నికలు ఆప్‌కు అగ్నిపరీక్షయ్యాయి. ఈ ఏటి బిహార్ ఎన్నికలపై, వచ్చే ఏటి బెంగాల్ ఎన్నికలపైనా ఈ ఫలితాల ప్రభావం తథ్యం గనక ఆసక్తి రేపుతున్నాయి.

# కేంద్ర పద్దుపై పోరు





ఏదైనా ఒక పని మంచిదా? కాదా? అని బేరీజు వేయాల్సి వచ్చినప్పుడు అది అత్యధిక మందికి మేలు చేస్తే మంచిదని చెబుతుంటారు పెద్దలు. ఆ రకంగా చూస్తే 2025-26 ఆర్థిక సంవత్సరానికి కేంద్ర విత్తమంత్రి నిర్మలమ్మ ప్రవేశపెట్టిన బడ్జెట్ మనదేశంలో అసంఖ్యాకంగా ఉన్న కార్మికులు, కష్టజీవులు, కర్షకులు, పేదలకు ఉపయోగపడేదిగా లేదని పెదవి విరుస్తున్నారు ఆర్థిక విశ్లేషకులు. పద్దులోని కేటాయింపులను బట్టి ఇది ఫక్తు ఎన్నికలు జరగబోయే ఢిల్లీ, ఉత్తరప్రదేశ్, బీహార్‌కు, బీజేపీ పాలిత రాష్ట్రాలకు ఉపయోగకరంగా ఉందే తప్ప మొత్తం దేశానికి, తెలంగాణకు ఎంతమాత్రమూ ప్రయోజనకరంగా లేదన్నది నిర్వివాదాంశం. అంకెల గారడీ, కాకిలెక్కలు అని సాధారణంగా విమర్శలు చేయకుండా లోతుగా పరిశీలిస్తే ఈ బడ్జెట్ ఎవరికోసమనేది తెలుస్తుంది. జాతీయ స్థూల ఉత్పత్తి(జీడీపీ)ని పెంచాలన్న సదుద్దేశంలో పన్ను మినహాయింపు లిచ్చామంటూ మంత్రి సూత్రీకరించారు. కానీ జీడీపీ పెరగాలంటే పన్ను మినహాయింపు లివ్వటం కాదు.. దేశంలో అట్టడుగునున్న కార్మికుల కనీస వేతన స్థాయి పెరగాలి, అసంఘటిత రంగ కార్మికుల వేతనాలు, వృత్తిదారులు, రైతుల ఆదాయాలు పెరిగేందుకు చర్యలు చేపట్టాలన్న మౌలిక సూత్రాన్ని కేంద్రం విస్మరించటం దాని ఆర్థిక విధానాలకు నిదర్శనం. ఈ సూత్రానికి విరుద్ధంగా కార్పొరేట్, ప్రయివేటు పెట్టు బడులను ఇంకా ప్రోత్సహించటం ద్వారా సంపన్నులు మరింత సంపన్నులుగా, శతకోటీశ్వరులు మరింత శత కోటీశ్వరులుగా మారేందుకు సర్కారు ఊతమిస్తోంది. గ్రామాల్లో వ్యవసాయ కూలీలకు ఉపాధి కల్పిస్తూ అంతో ఇంతో వారి పొట్ట నింపుతున్న 'నరేగా'కు ఎక్కువ నిధులు కేటాయించాలన్న డిమాండ్లను పట్టించుకోకుండా కేవలం రూ.86 వేల కోట్లే ఇచ్చి చేతులు దులుపుకోవటం పేదల పట్ల మోడీ సర్కార్‌కు ఉన్న చిత్తశుద్ధికి ప్రత్యక్ష ఉదాహరణ. దేశ స్వయం సమృద్ధిలో ఇప్పటి వరకూ కీలక పాత్ర పోషించిన ఇన్సూరెన్స్ రంగంలోకి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను నూటికి నూరు శాతం ఆహ్వానించటం ద్వారా ఆ రంగాన్ని పూర్తిగా కార్పొరేట్‌కు ధారాదత్తం చేశారు. ఆర్థిక మాంద్యం గురించి సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతున్న తరుణంలో దాన్నుంచి గట్టెక్కేందుకు తీసుకోవా ల్సిన విధానపరమైన నిర్ణయాలను ఆర్థిక మంత్రి విస్మరించారు. అడ్డూఅదుపు లేకుండా పెరుగు తున్న ధరలను నియంత్రించేందుకు కేంద్రం నిర్దిష్ట చర్యలను ప్రకటించకపోవటంతో పేదలు, మధ్యతరగతిపై మరిన్ని భారాలు పడనున్నాయి. ఇక మన రాష్ట్రానికి ఈ బడ్జెట్‌ను అన్వయించి చూసుకుంటే ఎనిమిది మంది బీజేపీ ఎంపీలు, అందులో ఇద్దరు కేంద్ర మంత్రులున్నా తెలంగాణకు దక్కింది గుండుసున్నా. వివిధ ప్రాజెక్టులు, అభివృద్ధి పనుల కోసం రూ. 1.63 లక్షల కోట్ల సాయం చేయాలంటూ రేవంత్ సర్కారు కేంద్రాన్ని కోరుతూ వస్తోంది. వాటిలో చిల్లిగవ్వ కూడా ఇవ్వకుండా వెక్కిరించటం 'బడేభారు'కే చెల్లింది. వెనుకబడిన జిల్లాలు, ప్రాంతాలకు ఇచ్చే నిధులను ఆరేండ్ల నుంచి తొక్కిపట్టిన కేంద్రం ఈసారి కూడా వాటికి కేటాయింపులు చేయకుండా 'సారీ' చెప్పింది. తన ప్రసంగాల్లో ప్రతీసారి 'మిత్రోన్ అంటూ సంబోధించే ప్రధాని మోడీ, తెలంగాణను మాత్రం తన మిత్రుల జాబితాలో చేర్చుకోలేదు. అందుకే కాబోలు పొరుగు రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌కు రూ.15 వేల కోట్ల సాయం ప్రకటించి, తెలంగాణకు 'గాడిద గుడ్డు'ను ఇచ్చారు. తెలంగాణ కంటే ముందు ఏర్పడిన రాష్ట్రాలను పరిశీలిస్తే వాటికి సంబంధించిన ఏ ఒక్క విభజన హామీలను నెరవేర్చలేదంటూ సీపీఐ(ఎం) ఏనాడో హెచ్చరించింది. అదే కత ఇప్పుడు మన రాష్ట్రం విషయంలో నిజమైంది. విభజన హామీల్లో ఏ ఒక్కదాన్నీ అమలు చేయని కేంద్రం ఇప్పుడు వాటిని పూర్తిగా అటకెక్కించింది. బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, ఐటీఐఆర్ పునరుద్ధరణ, సాగునీటి ప్రాజెక్టులకు జాతీయ హోదాపై బడ్జెట్‌లో ఒక్కటంటే ఒక్క ముక్క లేకపోవటం గమనార్హం. కాకపోతే ఈ పద్దులో మోడీ సర్కార్ అన్ని రాష్ట్రాలతోపాటు తెలంగాణకు కూడా 'ఓ బంపర్ ఆఫర్' ఇచ్చింది. విద్యుత్ సంస్కరణలను అమలు చేస్తే ఎఫ్ఆర్‌బీఎమ్ చట్టం కింద మరో 0.5 శాతం అప్పులిస్తామంటూ రాష్ట్రాలకు ఆశపెట్టారు. ఈ ఆశకు మనం అర్రులు చాస్తే గతంలో వినిపించిన 'మోటార్లకు మీటర్లు' అనే పదాన్ని మళ్లీ వినాల్సి వస్తుంది. అదే జరిగితే తెలంగాణ వ్యవసాయం కుదేలవుతుంది. తన రాజకీయ ప్రయోజనాలరీత్యా అయినా గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఇలాంటి విద్యుత్ సంస్కరణలను అమలు చేయబోమని ప్రకటించింది. అందువల్ల అత్యంత ప్రమాదకరమైన కేంద్ర ప్రభుత్వ ప్రతిపాదనను నేటి కాంగ్రెస్ సర్కారు సైతం నిర్ద్వంద్వంగా తిరస్కరించాలి. రాష్ట్రానికి ఎలాంటి మేలు చేయని కేంద్ర బడ్జెట్‌పై సీపీఐ(ఎం) ఇప్పటికే నిరసనలు చేపట్టింది. అధికార కాంగ్రెస్ గళమెత్తి, ఆందోళనలకు పిలుపునివ్వటం హర్షణీయం. అయితే ఇక్కడితో ఆగిపోకుండా రాష్ట్ర ప్రభుత్వం తన పోరాటాన్ని హస్తిన దాకా కొనసాగించాలి. అన్ని పార్టీలనూ కలుపుకుని ఢిల్లీని 'ఢ' కొట్టాలి.

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, Printed at M/S MARPU PUBLICATION,# /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15, NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.). Cell:9398156948,REG.RNI: APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com